

ప్రజాస్ఫూర్తి
PRAJASPOORTHI TELUGU DAILY
తెలుగు దినపత్రిక
PS NEWS
మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | బుధవారం 15-04-2026 | సంపుటి - 27 | సంచిక -323 | రూ : 4 | పేజీలు: 8



# డిక్లరేషన్ల పేరిట కాంగ్రెస్ మోసం

- ప్రతి దళితవాడ, గిరిజన తండాకు వెళ్లి ఈ దగాను ఎండగడదాం
- మే, జూన్ మాసాల్లో సభలు నిర్వహిద్దాం
- అంబేడ్కర్ జయంతి వేడుకల్లో కేటీఆర్

హైదరాబాద్: ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ల పేరిట కాంగ్రెస్ పార్టీ ఆయా వర్గాలను మోసం చేసిందని, అధికారంలోకి వచ్చాక డిక్లరేషన్లలోని ఏ ఒక్క హామీ అమలు చేయలేదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని రాష్ట్రంలోని ప్రతి గిరిజన తండాకు, ప్రతి దళిత వాడకు వెళ్లి ఎండగడదామని, ఆ బాధ్యత భారాసపై ఉందన్నారు. జగిత్యాలలో 20న బహిరంగ సభ, 27న గులాబీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం తర్వాత.. మే, జూన్ నెలల్లో ఎస్సీ, ఎస్టీల కోసం సభలు నిర్వహిద్దామని పేర్కొన్నారు. కామారెడ్డి, చేవెళ్ల, వరంగల్, హైదరాబాద్.. తరువాయి 2లో

## పునర్విభజనతో ఎస్సీ, ఎస్టీలు,
# ఎస్సీ, ఎస్టీలు, మహిళలకు అన్యాయం

- తెలంగాణకు మరో 13 ఎంపీ సీట్లు వస్తేనే న్యాయం..
- ప్రస్తుత లోక్‌సభ సీట్లలో 33 శాతం మహిళలకు ఇవ్వండి..
- ఆ మేరకు అసెంబ్లీలోనూ కేటాయిస్తాం
- అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, హిమాయత్‌నగర్, న్యూస్‌టుడే: ''కేంద్ర ప్రభుత్వం చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్, ఎంపీ సీట్ల పునర్విభజన అంశాలను కలగాపులగం చేస్తోంది. ఇప్పుడు ప్రతిపాదిస్తున్న పునర్విభజన తీరు వల్ల దక్షిణాది రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీలు, మహిళలకు అన్యాయం జరుగుతుంది. మహిళా రిజర్వేషన్లపై ప్రధాని మోదీకి చిత్తశుద్ధి ఉంటే ఇప్పుడున్న 543 సీట్లలో 33 శాతం మహిళలకు కేటాయిస్తున్నామని చెప్పమనండి.. మేం కూడా క్షణం ఆలస్యం చేయకుండా 119 అసెంబ్లీ సీట్లలో 33 శాతం మహిళలకు కేటాయిస్తాం. పురుషులతో పాటు సమానంగా మహిళలకు ఓటు హక్కు కల్పించేలా శ్రమించింది డాక్టర్ అంబేడ్కర్ మాత్రమే''నని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాష్ట్రస్థాయి జయంతి ఉత్సవాల కమిటీ మంగళవారం


తరువాయి 2లో



## మోదీకి ట్రంప్ ఫోన్..
# 40 నిమిషాల పాటు సంభాషణ

- ఈ సంవత్సరం వీరిద్దరు ఫోన్‌లో మాట్లాడుకోవడం ఇది మూడోసారి
- ద్వైపాక్షిక సహకారం సాధించిన పురోగతిపై చర్చించినట్లు వెల్లడి
- పశ్చిమాసియా ఉద్రిక్తతలు, హర్మూజ్ జలసంధిపై చర్చించామన్న మోదీ





## లోక్‌సభ స్థానాల పెంపు
# 2026 తర్వాత కొత్త రూపు

- ఈ నెల 16న పార్లమెంటులో పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లులు
- బిల్లులకు సంబంధించి ఎంపీలకు సమాచారం
- రాష్ట్రాల్లో 815 వరకు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 35 వరకు సీట్లు పెరిగే అవకాశం


2లో

## ఛత్తీస్‌గఢ్‌లోని పవర్ ప్లాంట్‌లో
# పేలుడు.. 9 మంది మృతి

- శక్తి జిల్లాలోని సింగితరాయ్ గ్రామంలోని వేదాంత పవర్ ప్లాంట్‌లో ప్రమాదం
- బాయిలర్ ట్యూబ్‌లో పేలుడు
- 30 మందికి పైగా గాయాలు

2లో





## ఆ నౌకలనే అడ్డుకుంటున్నాం
# అమెరికా సెంట్ కామ్ ప్రకటన

- ఇరాన్ ఓడరేవులపై అమెరికా పూర్తిస్థాయి సైనిక దిగ్బంధనం
- ఆపరేషన్‌లో పాల్గొంటున్న 10,000 మంది సైనికులు, 12కు పైగా యుద్ధనౌకలు
- తొలి 24 గంటల్లో 6 వాణిజ్య నౌకలను వెనక్కి పంపిన బలగాలు
- ఏ దేశ నౌక అయినా ఇరాన్ పోర్టులకు వస్తే నిలిపివేస్తామని స్పష్టీకరణ
- హర్మూజ్ జలసంధిలో ఇతర దేశాల నౌకల రాకపోకలకు స్వేచ్ఛ

2లో

## తెలంగాణ సెగలు
# పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్!

- పలు ప్రాంతాల్లో 42 డిగ్రీలుగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలు
- ఉదయం 9 నుంచి భానుడి భగభగ
- గురువారం నుంచి మరింత పెరగనున్న ఎండల తీవ్రత



2లో

# ఆ నౌకలనే అడ్డుకుంటున్నాం: అమెరికా సెంట్ కామ్ ప్రకటన

వాషింగ్టన్/దుబాయ్, ఏప్రిల్ 15 : అంతర్జాతీయ జలాల్లో తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసేలా అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. ఇరాన్ ఓడరేవులను పూర్తిగా దిగ్బంధిస్తున్నట్లు ప్రకటించింది. అరేబియా గల్ఫ్, గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లోని అన్ని ఇరాన్ పోర్టుల నుంచి ఏ నౌక బయటకు వెళ్లకుండా, లోపలికి రాకుండా కఠినమైన ఆంక్షలు విధించింది. ఈ భారీ సైనిక ఆపరేషన్ కోసం 10,000 మందికి పైగా అమెరికా నావికులు, మెరైన్లు, వైమానిక దళ సిబ్బందిని రంగంలోకి దించింది. ఈ మిషన్ కోసం డజనుకు పైగా యుద్ధనౌకలు, వందకు పైగా యుద్ధ, నిఘా విమానాలను మోహరించింది. దిగ్బంధనం ప్రారంభమైన తొలి 24 గంటల్లోనే దీని ప్రభావం స్పష్టంగా కనిపించింది. ఇరాన్ ఓడరేవుల నుంచి బయటకు వెళ్లేందుకు ప్రయత్నించిన ఏ ఒక్క నౌక కూడా ఈ సైనిక వలయాన్ని దాటి ముందుకు వెళ్లలేకపోయింది. ఈ క్రమంలో, అమెరికా బలగాలు జారీ చేసిన ఆదేశాలను అనుసరించి ఆరు వాణిజ్య నౌకలు తమ ప్రయాణాన్ని రద్దు చేసుకుని తిరిగి ఇరాన్‌లోని గల్ఫ్ ఆఫ్ ఒమన్ పోర్టుల్లోకి ప్రవేశించాయి. ఈ దిగ్బంధనాన్ని ఏ దేశ నౌకపైనా పక్షపాతం లేకుండా అమలు చేస్తున్నామని, ఇరాన్ పోర్టులకు వెళ్లే లేదా అక్కడి నుంచి బయలుదేరే ఏ నౌకనైనా నిలిపివేస్తామని అమెరికా స్పష్టం చేసింది. అయితే, ప్రపంచ వాణిజ్యానికి కీలకమైన హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణించే ఇతర నౌకల స్వేచ్ఛకు ఎలాంటి ఆటంకం ఉండదని హామీ ఇచ్చింది. కేవలం ఇరాన్ పోర్టులకు వెళ్లే లేదా వచ్చే నౌకలను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నామని, మిగిలిన రవాణా యథావిధిగా కొనసాగుతుందని తెలిపింది. ఈ భారీ ఆపరేషన్‌లో భాగంగా ఒక ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్, యాంఫిబియస్ అసాల్ట్ షిప్, గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్లు, లిట్టోరల్ కంబాట్ షిప్ వంటి అత్యాధునిక యుద్ధనౌకలు పాల్గొంటున్నాయి. వీటితో పాటు ఫైటర్ జెట్లు, డ్రోన్లు, ఇంధనం నింపే విమానాలు, నిఘా విమానాలు నిరంతరం గగనతలం నుంచి పహారా కాస్తున్నాయి. ఈ మేరకు అమెరికా సెంట్రల్ మిలిటరీ కమాండ్ ఓ ప్రకటనలో వెల్లడించింది.

## తెలంగాణలో మండుతున్న ఎండలు...
## పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

హైదరాబాద్, ఏప్రిల్ 14: తెలంగాణ రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారింది. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు పైగా నమోదవుతున్నాయి. ఉదయం తొమ్మిది గంటల నుంచే భానుడి భగభగతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆదిలాబాద్, మహబూబ్ నగర్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, హైదరాబాద్, నిర్మల్, కరీంనగర్, వనపర్తి, కొమురంభీమ్ తదితర జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో బుధవారం వడగాలులు వీచే అవకాశం ఉంది. రేపు, ఎల్లుండి ఉత్తర, దక్షిణ తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఎండ తీవ్రత 41 నుంచి 44 డిగ్రీల వరకు ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈరోజు ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, రేపు ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. గురువారం నుంచి ఎండల తీవ్రత మరింత ఎక్కువ కానున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.

## మోదీకి ట్రంప్ ఫోన్... 40 నిమిషాల పాటు సంభాషణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 : ప్రధానమంత్రి నరేంద్రమోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దాదాపు 40 నిమిషాల పాటు ఫోన్‌లో సంభాషించుకున్నారు. ఈ సంవత్సరం వీరిద్దరు ఫోన్‌లో మాట్లాడుకోవడం ఇది మూడోసారి. పశ్చిమాసియాలో ఫిబ్రవరి 28న ఉద్రిక్తతలు ప్రారంభమైనప్పటి నుంచి వారిద్దరు మాట్లాడుకోవడం ఇది రెండోసారి. తాజాగా, తనకు ట్రంప్ నుంచి ఫోన్ కాల్ వచ్చిందని ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. మిత్రుడు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి తనకు ఫోన్ కాల్ వచ్చిందని పేర్కొన్నారు. వివిధ రంగాలలో అమెరికా, భారత్ ద్వైపాక్షిక సహకారం సాధించిన గణనీయమైన పురోగతిని సమీక్షించినట్లు తెలిపారు. అన్ని రంగాల్లో ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. పశ్చిమాసియాలోని పరిస్థితులపై కూడా తమ మధ్య చర్చ జరిగిందని వెల్లడించారు. హర్మూజ్ జలసంధిని తెరిచి ఉంచడం, స్వేచ్ఛగా, సురక్షితంగా నిర్వహించడం ఎంత అవసరమో నొక్కి చెప్పామని మోదీ పేర్కొన్నారు. కాగా, అమెరికా, ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలం కావడం, పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు మరింత తీవ్రమైన నేపథ్యంలో వీరిద్దరు మాట్లాడుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

## ఛత్తీస్‌గఢ్‌లోని పవర్ ప్లాంట్‌లో పేలుడు...
## 9 మంది మృతి

శక్తి (ఛత్తీస్‌గఢ్), ఏప్రిల్ 14 : ఛత్తీస్‌గఢ్‌లోని వేదాంత పవర్ ప్లాంట్‌లో భారీ పేలుడు చోటుచేసుకుంది. శక్తి జిల్లాలోని సింగితరాయ్ గ్రామంలోని ఈ విద్యుత్ ప్లాంట్‌లో మధ్యాహ్నం బాయిలర్ ట్యూబ్‌లో పేలుడు సంభవించడంతో 9 మంది మృతి చెందగా, 30 మందికి పైగా గాయబడినట్లు పోలీసులు తెలిపారు. మరికొందరు కార్మికులు లోపల చిక్కుకుపోయి ఉంటారని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈరోజు కార్మికులు పని చేస్తున్న సమయంలో బాయిలర్‌లో వైఫల్యం తలెత్తడంతో ఒక్కసారిగా పేలుడు సంభవించినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ఘటనలో పలువురు మృతి చెందారు. దీనితో వెంటనే కార్మికులు ప్లాంట్ నుంచి బయటకు పరుగెత్తే ప్రయత్నం చేయడంతో తొక్కిసలాట జరిగినట్లు చెప్పారు. దీనితో మరికొందరు గాయాలపాలయ్యారని వెల్లడించారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించింది.




## డిక్లరేషన్ల పేరిట కాంగ్రెస్ మోసం

హైదరాబాద్: ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ల పేరిట కాంగ్రెస్ పార్టీ ఆయా వర్గాలను మోసం చేసిందని, అధికారంలోకి వచ్చాక డిక్లరేషన్లలోని ఏ ఒక్క హామీ అమలు చేయలేదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని రాష్ట్రంలోని ప్రతి గిరిజన తండాకు, ప్రతి దళిత వాడకు వెళ్లి ఎండగడదామని, ఆ బాధ్యత భారాసపై ఉందన్నారు. జగిత్యాలలో 20న బహిరంగ సభ, 27న గులాబీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం తర్వాత.. మే, జూన్ నెలల్లో ఎస్సీ, ఎస్టీల కోసం సభలు నిర్వహిద్దామని పేర్కొన్నారు. కామారెడ్డి, చేవెళ్ల, వరంగల్, హైదరాబాద్.. ఇలా అన్ని చోట్లా కాంగ్రెస్ ఇచ్చిన ఎస్సీ, ఎస్టీ, యువ, విద్యార్థి, రైతు, మహిళా డిక్లరేషన్లపై పకడ్బందీ పోరాటాలు నిర్వహిద్దామని పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కేటీఆర్ నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ భవన్ నుంచి భారీ కాన్వాయ్‌తో హుస్సేన్‌సాగర్ తీరాన ఉన్న 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. ఇక్కడ బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. మ్యూజియంను తిలకించారు. తెలంగాణ భవన్‌లో.. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద కేటీఆర్ విలేకరులతో మాట్లాడారు.

*** అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఎప్పుడూ గౌరవించలేదు..**

''2023 డిసెంబరు 7న అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. 2024 ఏప్రిల్ 14న బాబాసాహెబ్ అంబేద్కర్‌ను బందీ చేసింది. 125 అడుగుల ఎత్తులో ప్రపంచంలోనే అతిపెద్దదైన బాబాసాహెబ్ విగ్రహాన్ని కేసీఆర్ నిర్మించారన్న కోపంతో.. ఆ మహానుభావుని వద్దకు ఎవరినీ వెళ్లకుండా అడ్డుకున్నారు. ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా భారాస విద్యార్థి విభాగం గట్టిగా గళమెత్తితే.. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ ఏర్పాట్లు చేసింది. కాంగ్రెస్ పార్టీ రాజకీయ అవసరాల కోసం అంబేద్కర్‌ను వాడుకుందే తప్ప ఎప్పుడూ గౌరవించలేదు. నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ కాలంలో ఆయనకు భారతరత్న ఇవ్వలేదు. కాంగ్రెసేతర ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చాక.. అంబేద్కర్‌కు భారతరత్న దక్కింది. దళిత, గిరిజనుల అభివృద్ధికి నిధులు లేవని చెబుతున్న ముఖ్యమంత్రి.. మూసీ అభివృద్ధికి రూ.లక్షన్నర కోట్లు ఖర్చుపెడతారట.. కమీషన్ల కోసమే మూసీ ప్రాజెక్టును చేపట్టారు'' అని కేటీఆర్ ఆరోపించారు. కార్యక్రమంలో భారాస నేతలు మధుసూదనాచారి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, గంగుల కమలాకర్, వేముల ప్రశాంత్‌రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.



## లోక్‌సభ స్థానాల పెంపు 2026 తర్వాత కొత్త రూపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: నియోజకవర్గాల పునర్విభజన బిల్లు ప్రకారం, లోక్ సభ సీట్లు 543 నుంచి 850కు పెరిగే అవకాశం ఉంది. ఈ నెల 16న నియోజకవర్గాల పునర్విభజన బిల్లు, మహిళా రిజర్వేషన్ బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకు సంబంధించి పార్లమెంటరీ వ్యవహారాల శాఖ ఎంపీలకు సమాచారం ఇచ్చింది. బిల్లులకు సంబంధించిన ప్రతులను పంపించింది. పునర్విభజన బిల్లు ప్రకారం రాష్ట్రాల్లో 815 వరకు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 35 వరకు స్థానాలు పెరిగే అవకాశముంది. దీనితో లోక్ సభ స్థానాలు 543 నుంచి 850కి చేరవచ్చని అంచనా ఉంది. లోక్ సభలో బిల్లు ఆమోదం పొందిన తర్వాత కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్స్ కమిషన్‌ను ఏర్పాటు చేసి సీట్ల పెంపు కార్యక్రమాన్ని వేగంగా పూర్తి చేసి 2029 ఎన్నికల్లో అమలు చేయాలని భావిస్తోంది. సీట్ల పెంపు తర్వాత దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు కూడా పెరుగుతాయి. జనగణన తర్వాత వచ్చిన లెక్కల ఆధారంగా రిజర్వేషన్ ఉంటుంది. అన్ని రాష్ట్రాల్లో సగటున లోక్ సభ, అసెంబ్లీ సీట్లను 50 శాతం పెంచాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

## పునర్విభజనతో ఎస్సీ, ఎస్టీలు, మహిళలకు అన్యాయం

హైదరాబాద్, హిమాయత్‌నగర్, న్యూస్‌టుడే: ''కేంద్ర ప్రభుత్వం చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్, ఎంపీ సీట్ల పునర్విభజన అంశాలను కలగాపులగం చేస్తోంది. ఇప్పుడు ప్రతిపాదిస్తున్న పునర్విభజన తీరు వల్ల దక్షిణాది రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీలు, మహిళలకు అన్యాయం జరుగుతుంది. మహిళా రిజర్వేషన్లపై ప్రధాని మోదీకి చిత్తశుద్ధి ఉంటే ఇప్పుడున్న 543 సీట్లలో 33 శాతం మహిళలకు కేటాయిస్తున్నామని చెప్పమనండి.. మేం కూడా క్షణం ఆలస్యం చేయకుండా 119 అసెంబ్లీ సీట్లలో 33 శాతం మహిళలకు కేటాయిస్తాం. పురుషులతో పాటు సమానంగా మహిళలకు ఓటు హక్కు కల్పించేలా శ్రమించింది డాక్టర్ అంబేద్కర్ మాత్రమే''నని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్రస్థాయి జయంతి ఉత్సవాల కమిటీ మంగళవారం హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవంలో సీఎం పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ''ఎంపీ సీట్లు గంపగుత్తగా 50 శాతం పెంచుతామంటున్నారు. జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేస్తామంటున్నారు. ఈ రెండింటి వల్ల దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. తెలంగాణలో ప్రస్తుత 17 ఎంపీ సీట్లకు అదనంగా 13 పెరిగితేనే న్యాయం జరుగుతుంది. లేదంటే మహిళలు, ఎస్సీ, ఎస్టీలకు నష్టమే. జనాభా నియంత్రణను సమర్థంగా అమలు చేసిన దక్షిణాదికి సీట్లు తగ్గించడమే బహుమానమా? రాజ్యాధికారం చేపట్టాలంటే మనమందరం సీట్లు పెంచుకునేందుకు కొట్లాడాలి. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటయ్యాక మేం చేపట్టిన చర్యలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి. ఎస్సీ వర్గీకరణ చేపట్టిన తొలి రాష్ట్రంగా చరిత్ర సృష్టించాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు పాలనలో ప్రాధాన్యమిస్తున్నాం. పదేళ్ల పాలనలో వందేళ్లకు సరిపడా నష్టం చేసిన వారు ఇప్పటికీ వెనక నుంచి గోతులు తవ్వుతున్నారు. వారికి మీరే బుద్ధి చెప్పాలి'' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సాంఘిక సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను పాఠ్యాంశాలుగా చేయాలని సీఎంను కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు గొప్పగా చదవాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా గురుకుల పాఠశాలలను అందుబాటులోకి తీసుకొస్తున్నారని, వీటిలో చదువుకున్నవారు భవిష్యత్తులో చరిత్ర సృష్టించనున్నారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, నవీన్‌యాదవ్, మందుల సామేల్, డా.కవ్వంపల్లి సత్యనారాయణ, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ ప్రీతమ్, ప్రొఫెసర్ కోదండరాం, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, మెట్టు సాయికుమార్, మాలమహానాడు అధ్యక్షుడు చెన్నయ్య, ఏఐసీసీ జాతీయ సమన్వయకర్త డా.పి.వి.రవిశేఖర్‌రెడ్డి, పీసీసీ సీనియర్ నాయకుడు రామన్‌గౌడ్, ఉత్సవాల కమిటీ కోఛైర్మన్‌లు దొమ్మాటి సుదర్శన్‌బాబు, మహేందర్, వైస్ ఛైర్మన్లు తాలుకా అనిల్, రోజారాణి, బైండ్ల శ్రీనివాస్, గంటా సుదర్శన్, బైరి వెంకటేశ్ తదితరులున్నారు.

## జీవన్‌రెడ్డి కార్యకర్తలను
## మోసం చేసి కేసీఆర్‌తో జతకట్టారు

హైదరాబాద్: జగిత్యాల కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మగౌరవాన్ని జీవన్‌రెడ్డి కేసీఆర్ కాళ్ల దగ్గర తాకట్టు పెట్టారని, ఆయన వయసుకు, అనుభవానికి ఇది తగదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం తన నివాసంలో జగిత్యాల ముఖ్య నాయకులతో సీఎం సమావేశమయ్యారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నందయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..'40 ఏళ్లపాటు తన కోసం పనిచేసిన కార్యకర్తలను జీవన్‌రెడ్డి మోసం చేసి కేసీఆర్‌తో జతకట్టారు. ఆయనలాంటి వ్యక్తి కేసీఆర్ దగ్గర చేతులు కట్టుకుని నిలబడటం అత్యంత బాధాకరం. మేమెప్పుడూ ఆయనను తక్కువ చేసి చూడలేదు. 2023 ఎన్నికల్లో ఆయన గెలుపు కోసం అంతా కష్టపడ్డాం. 2024 పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ నుంచి పోటీ చేయాలని సూచించాం. కానీ, నిజామాబాద్ టికెట్ కావాలని అడగటంతో ఇచ్చాం. ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో కూడా జీవన్‌రెడ్డి సూచించిన వారికే టికెట్లు ఇచ్చాం. ఆయనకు, ఆయన కుటుంబసభ్యుల రాజకీయ భవిష్యత్తుకు హామీ ఇచ్చినా వినలేదు. మొండి పట్టుదలతో కాంగ్రెస్ పార్టీని వీడారు. ప్రజలు ఎన్నుకున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొడతామంటే నేను నిలబెట్టడం తప్పా. త్వరలోనే కార్యకర్తలను కలిసేందుకు జగిత్యాలకు వస్తాను. వ్యక్తి కంటే పార్టీ ముఖ్యమని నిరూపించిన మీ అందరినీ అభినందిస్తున్నా' అని సీఎం అన్నట్లు పార్టీవర్గాలు తెలిపాయి. మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ..'జీవన్‌రెడ్డికి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తొమ్మిదిసార్లు పోటీ చేసే అవకాశం ఇస్తే ఐదుసార్లు గెలిచారు. మంత్రిగా, ఎమ్మెల్సీగా కూడా పనిచేశారు. 2023లో రాష్ట్రమంతా కాంగ్రెస్ గాలివీచినా జగిత్యాలలో ఆయన ఓడిపోయారు. భారాస తరఫున గెలిచిన ఎమ్మెల్యేను కాంగ్రెస్‌లోకి ఎలా తీసుకుంటారని ప్రశ్నిస్తున్నారు. మరి ఆయన కూడా గతంలో తెలుగుదేశం నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన వారే కదా. మరి అప్పటి జగిత్యాల కాంగ్రెస్ నాయకులకు జీవన్‌రెడ్డి అన్యాయం చేసినట్లు కాదా? తనకు రాజకీయ భిక్ష పెట్టిన ఎన్టీఆర్‌కు ద్రోహం చేసి నాదెండ్ల భాస్కర్‌రావుతో చేతులు కలిపిన చరిత్రను మేం ఇప్పుడు మాట్లాడదలుచుకోలేదు. ప్రజల్లో ఆదరణ కోల్పోయి దాన్ని రేవంత్‌రెడ్డి పైకి, పార్టీపైకి నెట్టాలని చూస్తున్నారు' అని విమర్శించారు.

## కేటీఆర్ పాదయాత్ర చేసినా ప్రజలు క్షమించరు

ఖమ్మం: కేటీఆర్ పాదయాత్ర చేసినా ప్రజలు క్షమించరని, అంతకంటే ముందు.. భారాస హయాంలో రాష్ట్రాన్ని దోచుకోవడంపై ఆయన చెల్లెలు కవిత సంధిస్తున్న ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ స్పష్టంచేశారు. మంగళవారం ఖమ్మంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా, నగర కాంగ్రెస్ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి ఆయన హాజరై మాట్లాడారు. 'కార్యకర్తల కష్టంతోనే రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వచ్చింది. పదేళ్ల భారాస పాలనలో అడ్డగోలుగా అప్పులు చేస్తే.. మేం వాటికి వడ్డీలు, వాయిదాలు చెల్లిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. తెలంగాణలో గత పాలకులు నాసిరకంగా కట్టడాలు కట్టి గుత్తేదారుల జేబులు నింపారు. వచ్చే పదేళ్లు కాంగ్రెస్ పార్టీనే రాష్ట్రంలో అధికారంలో ఉంటుంది. నియోజకవర్గాలు ఇలాగే ఉంటే 100 సీట్లు గెలుస్తాం' అని ఆశాభావం వ్యక్తంచేశారు.

**గోరంత చేస్తే కొండంత చెప్పుకొన్నారు**

**-పొంగులేటి**

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. గత పాలకులు గోరంత పనిచేస్తే కొండంత చెప్పుకొన్నారని, కాంగ్రెస్ సర్కారు కొండంత అభివృద్ధి చేస్తున్నా ప్రజల్లోకి తీసుకెళ్లటంలో వెనకబడుతున్నామని తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడపగడపకూ చేర్చితే కాంగ్రెస్ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని స్పష్టంచేశారు. డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణగౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మాలోత్ రాందాస్‌నాయక్, మట్టా రాగమయి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఖమ్మం నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించి, జడ్పీ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పించారు.

**జూన్ 2న అల్పాహార పథకం ప్రారంభిస్తాం**

**-భట్టి**

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ... 'దేశంలోనే సుదీర్ఘ చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీలో బాధ్యతలు స్వీకరించటం ఒక గౌరవంగా భావించాలి. రైతుభరోసాతోపాటు సన్నధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తూ రైతులకు మేలు చేస్తున్నాం. అయినా కాంగ్రెస్ ప్రభుత్వంపై భారాస తప్పుడు ప్రచారం చేస్తూ రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదలు ఆత్మగౌరవంతో జీవిస్తుంటే.. ప్రతిపక్షాలు ఈ పథకంపై విషప్రచారం చేస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 28 లక్షల మంది విద్యార్థులకు అల్పాహారం అందించే పథకాన్ని జూన్ 2న ప్రారంభిస్తాం. ప్రభుత్వం చేస్తున్న ప్రతి పనిని కరపత్రాల్లో ముద్రిస్తాం. వాటి ద్వారా ప్రజలకు వివరించాలి' అని కార్యకర్తలకు సూచించారు.

# కుత్బుల్లాపూర్ లో ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి




జీడిమెట్ల, ప్రజాస్పూర్తి : భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం జీడిమెట్ల డివిజన్ పరిధిలోని జీడిమెట్ల గ్రామం పోస్ట్ ఆఫీస్, పైప్ లైన్ రోడ్డు ప్రాంతాలలో, కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్, బాల్ రెడ్డి నగర్ చౌరస్తా, ఎన్టిఆర్ నగర్ లలో నిర్వహించిన కార్యక్రమాలలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహాలకు పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు దిలీప్ గౌడ్, సభ్యులు జగదీష్ గౌడ్, బాల్రాజ్, నారాయణ, రాజు, కృష్ణ యాదవ్, సిద్దయ్య, బాల్ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దుర్గారెడ్డి, ఎన్టీఆర్ నగర్ వాసులు భాస్కర్, శివారెడ్డి, నాగేష్, సంజు, విజయ్, విషు, రాజు, సత్యనారాయణ, నారాయణ, నాగభూషణం, శ్యామ్, వీరేష్, సాయి, గిరి, మహేష్, బిఆర్ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, రాకేష్ జలిగం, ఎండి. నజీరుద్దీన్, పోతురాజు వెంకటేష్, నార్లకంటి బాలయ్య, రమణా రెడ్డి, ప్రసాద్, ఆంజనేయులు, నాగేష్, డీజే రమేష్, జయం చారి, శంకర్, స్వప్న, కమిటీ సభ్యులు అశోక్, బేకు మోహన్, వెంకటేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాలే గణేష్, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, నదీమ్ రాయ్, బాల మల్లేష్, మాధవ రావు, వీరంశెట్టి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ లో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు



వికారాబాద్, ప్రజాస్పూర్తి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం వికారాబాద్ పట్టణం ఎన్నెపల్లి, రైల్వే స్టేషన్ సమీపం, వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అనంతగిరి పల్లి మరియు వికారాబాద్ మండలం కోటలగూడెం, పులుసు మామిడి గ్రామాల్లో గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొని పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరాలు లేని భారతీయ సమాజం కోసం పరితపించి, భారత రాజ్యాంగ రూపకల్పన చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి, ఆశయాలను ఆచరణలో పెడితే మానవుడే మహనీయుడు అవుతాడని చాటి చెప్పిన మహనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు , ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు ఆచరణీయం.. చిరస్మరణీయం..

* **కాంగ్రెస్ యువ నాయకుడు కేకే కృష్ణ**



ప్రజాస్పూర్తి , షాద్నగర్ : అంబేద్కర్ ఆశయాలు ఆచరణీయం, చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కేకే కృష్ణ అన్నారు. కొందుర్గు, జిల్లేడు చౌదరిగూడ మండలాలలో అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని ఘన నివాళులు అర్పించారు. కొందుర్గు మండల కేంద్రంతో పాటు, చెరుకుపల్లి, గుజ్జాల్లహాడ్ తదితరచోట్ల ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా బస్టాండ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, పీసీసీ మాజీ చైర్మన్ దామోదర్ రెడ్డి, సత్యం రెడ్డి, జాకారం శేఖర్, అక్రమ్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు



ప్రజాస్పూర్తి , షాద్నగర్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కేశంపేట మండలంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్ర పటానికి కేశంపేట్ మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాబాసాహెబ్‌కు ఘన నివాళి



ప్రజాస్పూర్తి , షాద్నగర్ :భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఫరూఖ్ నగర్ పట్టణంలో న్యూ పవర్ కుంగ్ ఫు విద్యార్థులు సందడి చేశారు. కుంగ్ ఫు మాస్టర్ అహ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో చిన్నారులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేవలం క్రీడల్లోనే కాకుండా సామాజిక బాధ్యతలోనూ తాము ముందుంటామని ఈ సందర్భంగా విద్యార్థులు చాటిచెప్పారు. స్థానిక న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ నుంచి ఫరూఖ్ నగర్ లోని అంబేద్కర్ విగ్రహం వరకు విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ శిక్షకులు, చిన్నారుల తల్లిదండ్రులు, స్థానిక స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



ప్రజా స్పూర్తి , షాద్నగర్: ఫరూఖ్‌నగర్ ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో బీసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు వరప్రసాద్ , బీసీ సేన జిల్లా అధ్యక్షుడు సదర్ శీను, షాద్నగర్ నియోజకవర్గం జయ శ్రీకాంత్, మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు ప్రకాష్, చేన్న బాలరాజ్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, రెండు నిమిషాల మౌనం పాటించి ఆయనకు శ్రద్ధాంజలి అర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వరప్రసాద్ యాదవ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు ప్రకాష్, రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ, షాద్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ జయ శ్రీకాంత్, కోర్ కమిటీ సభ్యులు చెన్నా బాలరాజ్, యాదయ్య, ప్రసాద్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం వల్లనే చిన్న రాష్ట్రాలు వచ్చాయి

* **మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



నల్లగొండ, ప్రజాస్పూర్తి : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే చిన్న రాష్ట్రాలు వచ్చాయని, అందువల్లనే అభివృద్ధి సాధ్యమైందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని నల్గొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం డిఈఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పాల్గొని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి , రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రమేష్ , విశాంత ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, జిల్లా అధికారులు, వివిధ దళిత సంఘాల నాయకులు, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## చిన్న వయస్సులోనే విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించుకోవడం విశేషం

* **బి ఎమ్ ఆర్ యస్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ బి జైపాల్ రెడ్డి**




హైదరాబాద్, ప్రజాస్పూర్తి : చిన్న వయస్సులోనే పోటీ ప్రపంచానికి సిద్ధమవుతూ విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించుకోవడం విశేషమని బి ఎమ్ ఆర్ యస్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ బి జైపాల్ రెడ్డి అన్నారు. సీ బీఎటి, ఎ ఎంఎటి, ఆర్ఎస్ఎం, ఆర్ఎంఎం, కె.ఎస్ఎటి, కెసీసీఎం వంటి వివిధ పోటీ పరీక్షల్లో పాల్గొని అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన తో పాటు పాఠశాల యజమాన్యం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన ఐఐటీ , ఒలింపియాడ్ పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచి స్టేట్ ర్యాంక్స్ సాధించి పాఠశాలకు కీర్తి తీసుకొచ్చారన్నారు. ఈ విజయాల వెనుక విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల నిబద్ధతతో కూడిన బోధన, తల్లిదండ్రుల నిరంతర సహకారం ప్రధాన కారణమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.పాఠశాలలో నాణ్యమైన విద్య, సాంకేతిక పరిజ్ఞానం ఆధారిత బోధన, , సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం వల్లనే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు.

## ఘనంగా భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతి వేడుకలు



ప్రజాస్పూర్తి, షాద్నగర్ : భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా షాద్నగర్ లో నిర్వహించిన కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్ పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందేమోహన్, దళిత నేతలు బాదేపల్లి సిద్ధార్థ, జనార్ధన్, రఘునాయక్, చెంది తిరుపతి రెడ్డి, కేకే కృష్ణ, మున్సిపల్ కమిషనర్ సునీతారెడ్డి తదితరులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా తయారీ కేంద్రాలపై ఎక్సైజ్ పోలీసుల దాడులు



హుస్నాబాద్, ప్రజాస్పూర్తి : నాటు సారా తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ శాఖ పోలీసులు తెలిపారు మంగళవారం శ్రీనివాసమూర్తి జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సయిస్ ఆఫీసర్ సిద్దిపేట ఆదేశాల మేరకు తెల్లవారుజామున అక్కన్నపేట మండలం మల్చెరువు తండా, దుబ్బతండా, కపూర్ నాయక్ తండా గ్రామాల్లోని నాటు సార తయరీ కేంద్రాలపై డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ సిద్దిపేట, మరియు ప్రోహిబిషన్ అండ్ ఎక్సయజ్ స్టేషన్ హుస్నాబాద్ పోలీసులు సంయుక్త దాడులు నిర్వహించడం జరిగిందని, ఈ దాడులలో రెండు లీటర్ల నాటుసారాయి ని స్వాధీనం చేసుకుని, సారా తయారీకి ఉపయోగించే సుమారు (100) లీటర్ల బెల్లం పానకాన్ని పారాబోసి, పాత్రలని ధ్వంసంచేయడం జరిగిందని తెలిపారు. ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేశామని హుస్నాబాద్ ఎక్సైజ్ సీఐ పవన్ తెలిపారు ఈ యొక్క దాడులలో డి టి ఎఫ్ సి ఐ కె.శ్రీధర్,ఎస్సైలు లు సరిత దామోదర్ మరియు సిబ్బంది పాల్గొన్నారని తెలుపుతూ నాటు సారా తయారు చేయడం రవాణా చేయడం ముడి పదార్ధాలని అమ్మడం నేరమని ఇట్టి నేరానికి పాల్పడిన వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు కంగారు పడ్డవద్దు

* **బిఆర్ఎస్ ఎల్పి విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్**




జీడిమెట్ల, ప్రజాస్పూర్తి : అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు కంగారు పడకుండ అధికారులతో సమన్వయం చేసుకుంటూ సహాయం చేయాలని బిఆర్ఎస్ ఎల్పి విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ , సివిల్ డిఫెన్స్ శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న అగ్నిమాపక శాఖ వారోత్సవాల పోస్టర్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలు అగ్నిమాపక శాఖకు పూర్తి సమాచారం అందించాలన్నారు. సమాచార అందించడంలో ప్రజలు కంగారు పడకుండా బాధితులకు సహాయం చేసే విధంగా సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ శేఖర్ రెడ్డి, ఫైర్ శాఖ సిబ్బంది డి.కరుణాకర్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ పోలీసుల మానవతా దృక్పథం

* **రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత.**
* **హుస్నాబాద్ ఏసీపీ, సదానందం**



హుస్నాబాద్ , ప్రజాస్పూర్తి : హుస్నాబాద్ పోలీస్ అధికారులు మానవతా దృక్పథంతో రోడ్లపై ఉన్న గుంతలను చదును చేసి పూడ్చివేసి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ ఏసీపీ సదానందం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, హెల్మెట్ మరియు సీటు బెల్టు ధరించడం ద్వారా ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చని సూచించారు. మితిమీరిన వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. అనంతరం అక్కడికి చేరుకున్న ప్రజలు మరియు వాహనదారులతో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. కేవలం అవగాహనకే పరిమితం కాకుండా ప్రయాణాన్ని సులభతరం చేసే దిశగా పోలీస్ శాఖ చొరవ చూపింది. ప్రమాదాలకు నిలయంగా మారిన మిర్జాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న గుంతలను, ఎత్తుపల్లాలను గ్రావెల్‌తో చదును చేయించారు. దీనివల్ల వాహనదారులు సురక్షితంగా ప్రయాణించే అవకాశం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సి ఐ శ్రీను, స్థానిక ఎస్ఐ పి.లక్ష్మా రెడ్డి పోలీస్ బృందం పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



ప్రజాస్పూర్తి , షాద్నగర్: షాద్‌నగర్ పట్టణంలో నిర్వహించిన భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, మాజీ ఎస్సి ఎస్టి కమిషన్ సభ్యులు రాంబాల్ నాయక్, బీఆర్ఎస్ అధ్యక్షులు నటరాజన్, లక్ష్మణ్ నాయక్, కౌన్సిలర్లు పిల్లి శారద శేఖర్, జయలక్ష్మి కిషోర్, అనిత రఘునాథ్ యాదవ్, పిన్నమోని గోపాల్, ఎస్పీ శివ, మాజీ కౌన్సిలర్లు వెంకట్రాం రెడ్డి, నందకిషోర్, జూపల్లి శంకర్, నాయకులు రవి యాదవ్, సలీం, బిక్షపతి, నర్సింగరావు, వినోద్, పాండు, అభిలాష్, మహమూద్, శీలం శ్రీకాంత్, సంజు నాయక్, రఘు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



జగద్గిరిగుట్ట, ప్రజాస్పూర్తి : భరతజాతి ముద్దుబిడ్డ భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలను జగద్గిరి గుట్ట లాస్ట్ బస్టాప్ లో గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ జే.కె. శేఖర్ యాదవ్ పాల్గొని అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలవేసి నివాళ్ళులర్పించారు. అనంతరం పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ 135వ జయంతి వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధిరాం రెడ్డి ,. రాజు యాదవ్ , గోపాల్ , రవీందర్ రెడ్డి , భాస్కర్ , యాకయ్య. దాస్ , ప్రభాకర్ , మహేందర్, నరేందర్, నగేష్ , స్వామి ,దాసు, మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సంక్షోభం పై సమర శీల ఉద్యమాలు

*** నల్లగొండ జిల్లా రైతాంగానికి రైతు సంఘం నేతలు పిలుపు**




నల్లగొండ, ప్రజాస్ఫూర్తి : భారతదేశంలో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సంక్షోభంపై సమరశీల రైతాంగ ఉద్యమాలు చేయాలని, రైతాంగ హక్కుల పరిరక్షణే ధ్యేయంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పోతినేని సుదర్శన్, తీగల సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి నల్లగొండ రైతంగానికి పిలుపునిచ్చారు. మంగళవారం నల్లగొండలోని ఏచూరి గార్డెన్లో నల్లగొండ జిల్లా రైతు సంఘం 24వ మహాసభలు జరిగాయి. రాష్ట్రంలో పండించిన పంటలకు మద్దతు ధరల చట్టం చేయడానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్న కాంగ్రెస్ హామీ నెరవేరలేదన్నారు. పైగా కేంద్ర ప్రభుత్వం పంటల కొనుగోలు యాప్లలో, యూరియా అమ్మకం యాప్ లు తెచ్చిన రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. రైతాంగాన్ని, ప్రజలను రక్షించుకోవడానికి అన్ని వర్గాల ప్రజలను లను కలుపుకొని ఉద్యమం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పోతినేని సుదర్శన్ రావు, టి సాగర్, ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతుల జీవితాల్లో ఆశించిన మార్పు రాలేదు. ప్రకృతి వైపరీత్యాలు ఒకవైపు, పాలకుల నిర్లక్ష్యం మరోవైపు రైతన్నను అప్పుల ఊబిలోకి నెడుతున్నాయి. ఈ నేపథ్యంలో గడిచిన మూడేళ్లలో జరిగిన పోరాటాలను సమీక్షించుకోవడానికి, భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకోవడానికి ఈ మహాసభలు ఒక వేదిక కానున్నాయి. పండించిన ప్రతి గింజకూ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు మద్దతు ధర కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. రైతులకు పూర్తిస్థాయి రుణమాఫీ అమలు కాకపోవడం, బ్యాంకుల వేధింపులపై చర్చ జరుగుతుందని అన్నారు. పోడు సాగుదారులకు హక్కు పత్రాల పంపిణీలో జరుగుతున్న జాప్యంతో అటవీ అధికారుల వేధింపులు ఎక్కువయ్యాయని అన్నారు. గత మూడేళ్లలో మండలాల వారీగా జరిగిన ఉద్యమాలను సమీక్షించి భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకున్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, వి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ* వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు, కార్పొరేట్ శక్తుల చొరబాటుపై , నల్లగొండ జిల్లాలో నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల సత్వర పూర్తికి నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రబీ సీజన్లో ఐకెపి కేంద్రాలను వెంటనే ప్రారంభించి వెంట వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన వాటికి డబ్బులు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాబోయే మూడేళ్ల కాలానికి చేపట్టబోయే ఉద్యమాలకు రూపకల్పన చేశారు. రైతు సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేసేందుకు జిల్లా రైతాంగం సమయత్వం కావాలని పిలుపునిచ్చారు. మహాసభల ప్రారంభ సూచికంగా సంఘం జెండాను ఆవిష్కరణ రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ ఆవిష్కరించారు. మహాసభలో సంఘం నాయకులు వి వెంకటేశ్వర్లు, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి , బండా శ్రీశైలం, కందాల ప్రమీల, దేవి రెడ్డి అశోక్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, చలకని మల్లయ్య, కత్తి శ్రీనివాస్ రెడ్డి, అయితరాజు నరసింహ, మారయ్య, ముత్తిలింగం తదితరులు పాల్గొన్నారు

# హుస్నాబాద్ పట్టణంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



హుస్నాబాద్ , ప్రజాస్ఫూర్తి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు హుస్నాబాద్ మున్సిపల్ ఆధ్వర్యంలో ,వివిధ రాజకీయ పార్టీల మరియు సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పక్కన పేట చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ మేరకు వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు ఆయన సేవలను స్మరించుకొని అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి, ఏసిపి సదానందం, సీఐ శ్రీను, ఎస్ఐ లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కుల సంఘాల నాయకులు విద్యార్థి సంఘాల నాయకులు మేధావులు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పట్టణ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ స్వాతంత్రం అందించిన మహనీయుడు అంబేద్కర్

*** మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, చిట్టిబాబు**



అందోలు, ప్రజాస్ఫూర్తి : అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులను కల్పించిందని మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎస్.కృష్ణారెడ్డి, ఆకుల చిట్టిబాబు ముదిరాజ్లు అన్నారు. జోగిపేట-అందోలు మున్సిపాలిటీ పరిధిలో అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, మాజీ మార్క్ఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు రాజశేఖర్, మర్రి అరుణ కుమారి, పి.శ్రీనివాస్, అరుణ్‌కుమార్, దుర్గేష్, రామకృష్ణ, నాగరత్నం గౌడ్, మాధవి శ్రీనివాసయాదవ్, మాజీ చైర్మన్ జి.మల్లయ్య, మాజీ కౌన్సిలర్ నాగరాజు, హరికృష్ణగౌడ్, సంతోష్‌కుమార్, ప్రవీణ్, ప్రదీప్‌గౌడ్, సునీల్‌కుమార్‌లతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ సర్కిల్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




మేడిపల్లి, ప్రజాస్ఫూర్తి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అంబేద్కర్ జయంతి సందర్భంగా బోడుప్పల్ సర్కిల్ 11వ, డివిజన్ ఇందిరానగర్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి జే లక్ష్మి, డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి దండు రమేష్, మండల సహాయ కార్యదర్శి జి నాగరాజు, బి కే ఎమ్ యు మండల అధ్యక్ష, కార్యదర్శులు భూతం ఐలయ్య , కే మహాలక్ష్మి, మండల కౌన్సిల్ సభ్యులు దండు మదార్, రమాతార, పార్టీ నాయకులు ఇస్తారి, సోమరాజు, ఉపేందర్, సరిత, మణెమ్మ, మల్లేష్, దప్పు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వి యస్ లక్ష్మీపురం గ్రామలో సీసీ కెమెరాలు ఏర్పాటు



మహబూబాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి: డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వి ఎస్ లక్ష్మీపురం గ్రామంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సర్పంచ్ మీసాల నిర్మల వెంకన్న తమ సొంత నిధులతో గ్రామంలో నాలుగు సీసీ కెమెరాలు అమర్చడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ రూరల్ ఎస్సై దీపిక రెడ్డి,గ్రామ ఉపసర్పంచ్ పుణ్యపుర్తి ఐలయ్య, గ్రామ పంచాయితీ పాలక వర్గం కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన బోర్ వేయించిన సర్పంచ్



ప్రజాస్ఫూర్తి , జన్నారం : గ్రామంలో నీటి సమస్య తలెత్తకుండా ఉండడానికే నూతన బోర్ వేయించామని జన్నారం మండలంలోని లోత్రే గ్రామ సర్పంచ్ బోడ శంకర్ అన్నారు. మంగళవారం రోజున ఆ గ్రామంలో గల గోండుగూడా కాలనీలో నూతన బోర్ వేయించి దానికి బోరింగ్ ను అమర్చి గ్రామస్తుల దాహార్తిని తీర్చారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవి కాలం కావడంతో గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా చేయడం కోసం నూతన బోర్ వేయించామని తెలిపారు.ఈ కార్యక్రమంలోవార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


# మున్నేరు పాలేరు లింక్ కెనాల్ రద్దు కోసం ఆన్ లైన్ సర్వే

*** ఆన్ లైన్ సర్వే ప్రారంభించిన విశ్వ జంపాల**



మహబూబాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి: మున్నేరు పాలేరు లింకు కెనాల్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో మంగళవారం గార్ల మండల కేంద్రంలో చేపట్టిన స్ట్రా పోల్ ఇంటర్నేషనల్ ఆన్ లైన్ సర్వేను తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రముఖ న్యాయవాది విశ్వ జంపాల ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సర్వే ఈ నెల 14 నుంచి 30వ తేది వరకు కొనసాగుతుందని విశ్వ తెలిపారు. మన నీరు మన భూమి మన హక్కు మన మున్నేరు అని మున్నేరును కాపాడుకోవాలని మున్నేరు పరీవాహక ప్రాంత ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రజలందరూ ఈ సర్వేలో పాల్గొని మున్నేరు బిడ్డలకు అండగా నిలవాలని విశ్వ జంపాల విజ్ఞప్తి చేశారు.దశాబ్దాలుగా మన సాగునీటి కలలను సాకారం చేయాల్సిన పాలకులు, నేడు మన నోటి కాడి కూడును లాగేస్తూ, 'మున్నేరు పాలేరు లింక్ కెనాల్' (జీవో నంబర్ 98 తేది.17.05.2026) పేరుతో మున్నేరు నీళ్ళను పాలేరుకు తరలించడానికి ప్రయత్నిస్తూ మున్నేరు జల దోపిడీకి తెరలేపారు. మన భూములను నాశనం చేస్తూ, మన నీటిని తరలిస్తూ, రాజ్యాంగం కల్పించిన పెసా చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారు. లింక్ కెనాల్ రద్దు చేయాలి మున్నేరు రిజర్వాయర్ నిర్మించాలి! మున్నేరు పరీవాహక ప్రాంతంలోని 60 వేల ఎకరాలకు సాగు నీరు, ప్రజలకు త్రాగు నీరు అందించాలి. ప్రజాభిప్రాయం లేని లింకు కెనాల్ నేటి పాలకుల స్వార్థానికి సాక్ష్యం! ఈ అన్యాయాన్ని ఎదిరిద్దాం..మన హక్కులను కాపాడుకుందాం! మున్నేరు తీరాన జన హోరు జాతరై మున్నేరు పోరు కేరటమై గర్జించండీ నయవంచక పాలకులను ఎదిరించి మున్నేరును కాపాడుకుందాం! కదలండీ, కదిలించండి ఆయన పిలుపునిచ్చారు. నేటి పాలకుల స్వార్థానికి పుట్టిన "మున్నేరు పాలేరు లింక్ కెనాల్" రద్దు చేయాలని తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో ఆన్ లైన్ సర్వే నిర్వహిస్తున్నామన్నారు. మున్నేరు పరివాహక ప్రాంత ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, రైతులు, రైతు కూలీలు, విద్యావంతులు, మేధావులు, వ్యాపారస్తులు, వివిధ రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు అందరూ ఈ సర్వేలో పాల్గొని ఈ సర్వే లింక్ క్లిక్ చేసి మీ పేరు నమోదు చేసుకొని "అవును" అని పేర్కొంటూ మున్నేరు పాలేరు లింక్ కెనాల్ రద్దు చేయాలని మీ అభిప్రాయాన్ని నమోదు చేసి మున్నేరు పోరాట బిడ్డలకు అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, బిఆర్ఎస్ గార్ల మండల అధ్యక్షులు మున్నేరు జల సాధన కమిటీ కన్వీనర్ గంగావత్ లక్ష్మణ్ నాయక్, సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, సామాజిక విశ్లేషకులు కందునూరు ఈశ్వర్ లింగం తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుమెట్‌లో ఘనంగా డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



మల్కాజ్గిరి, ప్రజాస్ఫూర్తి : భారతరత్న, రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను నేరేడుమెట్‌లోని అంబేద్కర్ భవన్‌లో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక కార్యకర్త మండల రాధాకృష్ణ యాదవ్, డాక్టర్ అజయ్ మారుతీరావు, పగిడిపల్లి శ్రీనివాస్, ఇ. గణేష్, జంగిలి శివకుమార్, కటికెల నరేష్, గంగాధరి రాజు, బడే మనోజ్, ఏవీ లక్ష్మీపతి, కటికల రవీందర్, ఎర్ర సైలేందర్, ఎలిమెల ప్రశాంత్, గడ్డం అభినంద్, జక్కుల బలరాం ,సామల జయశంకర్,కటికల


# దళితులను కించపరిచే విధంగా మాట్లాడిన మున్సిపల్ వైస్ చైర్మన్ పై విచారణ జరిపించాలి

*** దళిత సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రమౌళి**



హుస్నాబాద్ , ప్రజాస్ఫూర్తి : హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో హుస్నాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి సభ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చిత్తారి పద్మ ఎస్సీల పట్ల అవమానకరంగా మాట్లాడారు. ఎస్సీలు ప్రతి చిన్న విషయానికి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెడుతున్నారని వారి యొక్క తీరు మారాలని మాట్లాడడం విమర్శలకు దారి తీసింది. ఆమె మాట్లాడిన సందర్భంలో దళిత నాయకులు మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి, ప్రతిపక్ష నాయకుడు గాదపాక రవీందర్, మాజీ సర్పంచ్ కేడం లింగమూర్తి , మాజీ మున్సిపల్ చైర్మన్ సుద్దాల చంద్రయ్య , మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ మౌనంగా ఉండటం పట్ల దళిత సంఘాల నాయకులు విస్మయం వ్యక్తం చేశారు. వైస్ చైర్మన్ చిత్తారి పద్మ దళితల పట్ల మాట్లాడిన విధానం పట్ల దళిత సంఘాల రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రమౌళి నిప్పులు చెరిగారు. స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ మధ్య జరిగిన మున్సిపల్ ఎన్నికలలో మాల సామాజిక వర్గంకు 4 సీట్లు ఇవ్వడమే కాకుండా, జనరల్ సీట్లలో కూడా మాలలకే కాంగ్రెస్ టికెట్ లు ఇచ్చి మాదిగ వర్గాన్ని అవమానపరిచారన్నారు. మరో వైపు బాధ్యత గల మున్సిపల్ వైస్ చైర్మన్ అవగాహన లేకుండా ఎస్సీల పట్ల ఈ రకంగా మాట్లాడడం సరికాదన్నారు. ఏ మాత్రం మంత్రికి చిత్తశుద్ధి ఉన్న వెంటనే విచారణ జరిపి ఆమెపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల పక్షాన డిమాండ్ చేశారు. చర్యలు తీసుకోకపోతే దళిత సంఘాలు , అన్ని పార్టీలతో కలిసి మున్సిపల్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.

# అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలి



ప్రజాస్ఫూర్తి , జన్నారం : డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పోనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ కోరారు. మంగళవారం రోజున అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని ఆమె పొనకల్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ప్రపంచ మేధావి అంబేద్కర్ అని ఆమె కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అప్పాలా జలపతి,వార్డ్ సభ్యులు మోసిన్, రజాక్, ఈఓ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అణగారిన వర్గాల గొంతుక



ప్రజాస్ఫూర్తి , షాద్నగర్ : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అణగారిన వర్గాల గొంతుక అని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి రెడ్డి అన్నారు. నందిగామ మండలం ఈదులపల్లి గ్రామంలో డా.బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సర్పంచ్ సులోచన గణేష్‌గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొని వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఈదులపల్లి సర్పంచి సులోచన గణేష్‌గౌడ్,ఉపసర్పంచ్ సంధ్య శేఖర్,మోత్కులగూడ సర్పంచ్ లావణ్య రమేష్,వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు,మామిడి పల్లి సర్పంచ్ హనుమంత్ రెడ్డి,మొదల్లగూడ సర్పంచ్ పెండ్యాల అరుణ రాజు,నాగులపల్లి సర్పంచ్ రాధిక అశోక్ రెడ్డి,మామిడిపల్లి మాజీ ఎంపిటిసి కార్ట్న రవీందర్,మాజీ సర్పంచులు రాజుగౌడ్,స్వామి,నర్సిములు,మోత్కులగుడ ఉపసర్పంచ్ నర్సిములు,మామిడిపల్లి ఉపసర్పంచ్ మామిలపల్లి రాజు,వీర్లపల్లి ఉపసర్పంచ్ నాగయ్య,ఈదులపల్లి మాజీ ఉపసర్పంచ్ గాయత్రీ శ్రీహరి, నాయకులు ముత్యాల నర్సిములు గౌడ్,జయరాం గౌడ్,అశోక్ చారి,అప్సర్ ఖాన్,సత్యనారాయణ,పలు గ్రామాల వార్డు మెంబెర్స శ్రీపాల్ రెడ్డి,కారె శ్రీకాంత్,ప్రభాకర్,కుంటేలా నర్సిమ,పూర్ణ,కుమార స్వామి, అనూష శ్రవణ్ గౌడ్,శ్రీధర్ గౌడ్, హన్మంత్ గౌడ్,వడ్ల మౌనిక ప్రవీణ్,యువనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ మున్సిపాలిటీ 3వ వార్డులో అభివృద్ధి పనులు వేగవంతం



మహబూబాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మూడోవ వార్డు కౌన్సిలర్ కొరవి రజిత లింగస్వామి చంద్రుతాండలోని సైడ్ కాలువను దగ్గరుండి క్లీను చేపించడం జరిగింది. మూడవ వార్డు కౌన్సిలర్ కొరివి రజిత లింగస్వామి మాట్లాడుతూ మూడవ వార్డులో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా స్ట్రీట్ లైట్లు,సైడ్ కాలువలు, సిసి రోడ్లు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. నా మీద నమ్మకం ఉంచి ఓట్లు వేసి గెలిపించినందుకు మీ హామీలను తప్పకుండా నేరవేస్తానని ఈ సందర్భంగా చెప్పారు.ఈ కార్యక్రమంలో కొరివి లింగస్వామి,రెండో వార్డు అధ్యక్షులు అంబాల గోవర్ధన్, మూడో వార్డు అధ్యక్షులు మారగాని సురేశ్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుక్కముడి వెంకన్న,మండల క్రాంతి కుమార్,సుధాకర్ నాయక్, బందెల వెంకన్న, అంబాల సాయికుమార్, రేసు వీరన్న, బాలు తదితరులు పాల్గొన్నారు

# బాబాసాహెబ్ ఆశయ సాధనే లక్ష్యం కావాలి..!

**-* మంత్రి పొంగులేటి**



ప్రజాస్ఫూర్తి, ఖమ్మం: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కల్లూరు మండల కేంద్రంలోని మెయిన్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ , జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, రాజకీయ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన సర్పంచ్



ప్రజాస్ఫూర్తి , జన్నారం : అగ్ని ప్రమాద నివారణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పోనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ కోరారు. మంగళవారం రోజున ఆమె స్థానిక అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక అధికారి శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ,అగ్నిమాపక సిబ్బందితో కలిసి అగ్నిమాపక వారోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్లు,కరపత్రాలు,స్టిక్కర్ల ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ ఆ శాఖకు సంబంధించిన జెండాను సగం వరకు ఎగరవేశారు.1944 ఏప్రిల్ 14వ తేదీన ముంబైలోని విక్టోరియా డాక్ యార్డ్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో చనిపోయిన సిబ్బందికి శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, ఉపసర్పంచ్ అప్పల జలపతి,వార్డు సభ్యులు రాజక్, సంతోష్,ఈవో రాహుల్, బిల్ కలెక్టర్ అనిల్, అగ్నిమాపక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సేవా పురస్కారం అందజేత



హైదరాబాద్, ప్రజాస్ఫూర్తి : సామాజిక రంగంలో సేవలందిస్తున్న జంగిలి శివకుమార్కు అంబేద్కర్ సేవా పురస్కారం ప్రదానం చేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేస్తున్న కృషిని గుర్తించి ఈ గౌరవం అందించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనలో ఆయన సేవలు ప్రశంసనీయమని నిర్వాహకులు తెలిపారు.

# ఘనంగా బీఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు



మహబూబాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి: స్థానిక జిల్లా కోర్టు సెంటర్ యందు మహబూబాబాద్ లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల ఆవిష్కరణ చేసి కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు మందుల మహేందర్, చేపూరి గణేష్, లింగంపల్లి సుగుణ, దుర్గారావు,పులిపాక నాగరాజు, లంక రమేష్, అన్నేపర్తి రామకృష్ణ, రాజు, ఉపేందర్, మచ్చ వెంకన్న, షేక్ ఖాదర్ బాబా,గద్దపాటి సంతోష్, దుడ్డెల యుగేందర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గునిగంటి రాజన్న,కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి యమగాని వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోటు రంగారావు పై ఎన్ ఐ ఏ నోటీస్ ఉపసంహరించుకోవాలి




మహబూబాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి: సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన పోటు రంగారావు పై నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) ఇచ్చిన నోటీసును వెంటనే వెనక్కి తీసుకోవాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ కార్యదర్శి కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. మంగళవారం మహబూబాబాద్ అంబేద్కర్ స్తూపం వద్ద నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి పూనెం ప్రభాకర్ , సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు ఉమ్మ గాని సత్యం, పి వై ఎల్ జిల్లా కార్యదర్శి కందాల రంగయ్య, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బొట్ల గౌతం,డివిజన్ నాయకులు జక్కుల యాకయ్య ఈక బిక్షం బూర్గుల మోష పిడిఎస్ జిల్లా అధ్యక్షులు బి నందీశ్వర్, ప్రవీణ్, హరినాథ్, రాహుల్, నితిన్, తరుణ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




జీడిమెట్ల, ప్రజాస్ఫూర్తి : ఆర్టిజన్ సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఏడవ రోజు సమ్మెలో కూర్చోవడం జరిగింది. అదేవిధంగా అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళులర్పించారు. అనంతరం తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో అలీ. శేఖర్. మధు. హరి. రవి, జేపీసీ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# చలాన్ల'తో జర జాగ్రత్త..!

**– బైక్ పక్కకు ఆపినా.... క్లిక్ మనిపిస్తున్న పోలీసులు**
**– పోలీసుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్న వాహనదారులు**

ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం: మీరు హెల్మెట్ పెట్టుకుని బండి నడుపుతున్నారా....చేతిలో అన్నిరకాల లైసెన్స్, ధృవీకరణ పత్రాలు ఉన్నాయా... అయినా జర జాగ్రత్తగా ఉండండి... ఎందుకంటే మీ బండి రోడ్డు పక్కన ఆపినా చలాన్లు పడిపోతాయ్ మరి. అదేంటి అనుకుంటున్నారా.. అదేమరి కొత్తగూడెం పోలీసుల ప్రత్యేకత. ఇప్పటికే వాహనదారులపట్ల చలాన్ల మోత మోగిస్తున్న పోలీసులు కొత్తగా రోడ్డుపై వెళ్తూ వెళ్తూ.... రోడ్డు పక్కన ఆగిన వాహనాలకు కూడా చలాన్లు వేస్తున్నారు. ఇదేమిటని అడిగే అవకాశం కూడా లేకుండా అసలు ఎప్పుడు, ఎక్కడి నుంచి ఫొటోలు తీస్తున్నారో కూడా తెలిని పరిస్థితి ఉంది. వాహనం నడిపే సమయంలో హెల్మెట్ లేకపోతే




జరిమానా విధించాలి కాని.. ఇలా రోడ్డు పక్కన బండి ఆపుకుని ఉంటే చలాన్లు వేయడమేమిటని వాహనదారులు పోలీసుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల పేరుతో వారం రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న పోలీస్ శాఖ వారు... వాహనదారులకు హెల్మెట్ ధరించమని అవగాహన కల్పించడమే కాకుండా, ఎవరి ఫొటోలు క్లిక్మనిపించాలి, ఎవరికి చలాన్లు విధించాలి అనే విషయాలపై పోలీసులకు కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పలువురు ఎద్దేవా చేస్తున్నారు. చలాన్లు విధించడమే పనిగా పెట్టుకున్న పోలీసులు ట్రాఫిక్ను నియంత్రించడంపై మాత్రం దృష్టిసారించడంలేదని, రోజురోజుకూ జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సమస్య తీవ్రతరమవుతున్నప్పటికీ పట్టించుకోవడంలేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సిగ్నల్ వ్యవస్థ ఉన్నప్పటికీ అది ఎప్పుడు పనిచేస్తుందో, ఎప్పుడు నిలిచిపోతుందో తెలియని పరిస్థితి ఉంది. ఇక కార్లు వంటి పెద్ద నాలుగు చక్రాల వాహనాలు రోడ్లపై షాపుల ఎదుట అడ్డగోలుగా నిలుపుదల చేసి ట్రాఫిక్ రూల్స్ బ్రేక్ చేసినా, సీటు బెల్టు పెట్టుకోకపోయినా వారికి మాత్రం చలాన్లు విధించడంలేదని, వివిధ పనుల నిమిత్తం నిత్యం ద్విచక్రవాహనాలపై తిరిగే సామాన్యులపైనే పోలీసులు తమ చలాన్ల ప్రతాపం చూపిస్తున్నారని వాపోతున్నారు. ఇకనైనా పోలీసులు చలాన్లు విధించే సమయంలో వాహనాలు రోడ్లపై నడుస్తున్నాయా... లేక పక్కకు నిలిపి ఉన్నాయా అనే విషయాన్ని గమనించి చలాన్లు వేయాలని వాహనదారులు కోరుతున్నారు.

# పేరుకేనా 'అరైవ్ – అలైవ్'..!

**– విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం ఎక్కడ?**
**– జాతీయ రహదారిపై దినదిన గండం**

ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: రోడ్డు భద్రత పేరుతో ప్రతి ఏడాది ఉత్సవాలు నిర్వహిస్తున్నా, వాస్తవ పరిస్థితుల్లో మార్పు కనిపించడం లేదని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 'అరైవ్ – అలైవ్' పేరుతో రోడ్డు భద్రత వారోత్సవాలు జరుగుతున్నప్పటికీ, ప్రాణాలకు భద్రతపై అనుమానాలు మాత్రం తగ్గడం లేదు. ఇంటి నుంచి వాహనం తీసుకుని బయలుదేరితే సురక్షితంగా గమ్యానికి చేరుతామా లేదా అన్న సందేహం వాహనదారులను వెంటాడుతోంది. గుంతలతో నిండిన రోడ్లు, రహదారులపై తిరిగే పశువులు, మటన్, చికెన్ దుకాణాల వద్ద గుమిగూడే వీధి కుక్కలు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. మరోవైపు, అధిక వేగంతో నడిచే బొగ్గు టిప్పర్లు భయాందోళనలకు గురిచేస్తున్నాయి.

**పాఠశాలల వద్ద తీవ్ర సమస్యలు**

స్కూల్, కాలేజీల సమీపంలో పరిస్థితి మరింత దారుణంగా మారింది. పాఠశాల గేట్ల వద్ద ఆటోలు, వాహనాలు అడ్డదిడ్డంగా




నిలిపివేయడంతో విద్యార్థులు రాకపోకలు సాగించడం కష్టంగా మారింది. చిన్నారుల భద్రత పట్ల సంబంధిత శాఖల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా జగదల్పూర్ - విజయవాడ జాతీయ రహదారి నిర్మాణం గత ఏడు సంవత్సరాలుగా సాగుతూనే ఉంది. కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్ పరిసరాల్లోని సెయింట్ మేరీస్, సింగరేణి పాఠశాలల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు ప్రమాదాలు చోటుచేసుకుని విద్యార్థులు గాయాలపాలవుతున్నా, పనుల పూర్తి విషయంలో ఎలాంటి పురోగతి కనిపించడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

*** ఆర్భాటాలకే పరిమితం అవగాహన**

రోడ్డు భద్రత మాసోత్సవాలు, ''అరైవ్ - అలైవ్'' వారోత్సవాలు క్యాలెండర్లో తేదీలు మారినట్లే వచ్చి పోతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేవలం అవగాహన కార్యక్రమాలతో సరిపెట్టకుండా, రహదారి పనులు వేగవంతం చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వారోత్సవాల్లో భాగంగా బాలల రహదారి భద్రత దినోత్సవం, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంపై అవగాహన, సురక్షిత పాఠశాల రవాణా విధానాలు, విద్యార్థులు, పోలీసులతో మానవ గొలుసు, తల్లిదండ్రుల భాగస్వామ్యంతో అవగాహన సమావేశాలు నిర్వహిస్తున్నా, ప్రాథమిక సమస్యల పరిష్కారంలో ఆలస్యం ఎందుకని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రోడ్డు పనులు వేగవంతం చేయడంతోపాటు, పాఠశాలల వద్ద ట్రాఫిక్ నియంత్రణ, అక్రమ పార్కింగ్పై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. రోడ్డు భద్రతపై ప్రచారాలు మాత్రమే కాకుండా, ప్రాణాలను కాపాడే చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఘనంగా షేక్ యూసఫ్ జన్మదిన వేడుకలు

మహబూబాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధి ఆరో వార్డు బేతోలు కు చెందిన ప్రముఖ భవన నిర్మాణ కార్మికులు భవన నిర్మాణ రంగంలో తనదంటూ ఒక ముద్ర వేసుకొని మహబూబాబాద్ జిల్లా పరిధి ప్రజలకు ప్రజాసేవ కార్యక్రమాలు చేపడుతూ ప్రజల యొక్క ఆశీస్సులు పొందుతున్న షేక్ యూసుఫ్ జన్మదిన వేడుకలు మహబూబాబాద్ పట్టణంలో కోర్టు కూడలి డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు పలు పార్టీలు ప్రజాసంఘాలు మహబూబాబాద్ పట్టణ ప్రజల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి పలువురు నాయకులు



యూసుఫ్ ని సాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డల రామ్మూర్తి మాట్లాడుతూ బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన రోజున యూసుఫ్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందకరమని తను కూడా అంబేద్కర్ ఆశయాల కోసం ప్రజాసేవ కోసం ఎంతో కృషి చేస్తూ మహబూబాబాద్ జిల్లా పరిధిలోని ప్రజలకు ప్రజాసేవ కార్యక్రమాలు చేపడుతూ పలువురి ఆశీస్సులు పొందుతున్నారు. ఇదే విధంగా తన సేవ కార్యక్రమాలను చేపడుతూ తన వృత్తిని కొనసాగించాలని కోరుకుంటున్నాము. అని ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం కేకును కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో షేక్ ఖాదర్ బాబా, మందుల మహేందర్, గద్దపాటి సంతోష్, అనపర్తి రామకృష్ణ. మచ్చ వెంకన్న సుదనబోయిన వెంకన్న, చేపూరి గణేష్, మాదాసు రాము, రాజు, శేషం ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు యువతకు స్ఫూర్తి కావాలి: కలెక్టర్ అంకిత్



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: స్వాతంత్ర్యానంతరం దేశ పరిపాలనకు రాజ్యాంగం అవసరమైందని, ఆ బాధ్యతను సమర్థంగా నిర్వర్తించిన మహనీయుడు అంబేద్కర్ అని జిల్లా కలెక్టర్ అంకిత్ ఉద్ఘాటించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కొత్తగూడెం పోస్ట్ఆఫీస్ సెంటర్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథులుగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేయర్ మూడ్ గణేష్, అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యాచందన, జెడ్పీ సీఈఓ నాగలక్ష్మి, కమిషనర్ సుజాత, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**– బాబు క్యాంప్లో....**

కొత్తగూడెం బాబుక్యాంప్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగ పీఠిక పఠనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యువజన విభాగం సభ్యులు, మహిళలు, సామాజిక వర్గాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**– రామవరంలో అంబేద్కర్ జయంతి**

రామవరం అంబేద్కర్ సెంటర్లో నిర్వహించిన వేడుకల్లో 15వ డివిజన్ కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు. అదేవిధంగా అయ్యప్ప పుట్టినరోజు సందర్భంగా పంజాబ్ గడ్డ 18వ డివిజన్లోని శ్రీ వరసిద్ధి వినాయక మందిరంలో అన్నదాన కార్యక్రమాన్ని కార్పొరేటర్ కంచర్ల హిమాశ్రీ, మాజీ ఫ్లోర్ లీడర్ కంచర్ల జమలయ్య ప్రారంభించారు. ఆలయ కమిటీ సభ్యులు, వార్డ్ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

**16వ డివిజన్లో ప్రతిజ్ఞ..**

కొత్తగూడెం 16వ డివిజన్లో కార్పొరేటర్ మునిగడప పద్మ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. అనంతరం పౌరులతో ప్రతిజ్ఞ చేయించారు.

**– కంపెనీ స్థాయిలో...**

కొత్తగూడెం ఏరియా వి కె సి ఎం లోడింగ్ కంపెనీలో యాజమాన్యం, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. కంపెనీ హెచ్ఆర్ వాసుదేవ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, ఆయన ఇచ్చిన ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని పేర్కొన్నారు.

**సీపీఎం ఆధ్వర్యంలో...**

అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా స్థానిక సిపిఎం కార్యాలయం నుండి పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ విగ్రహం వరకు రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ టౌన్ కార్యదర్శివర్గ సభ్యులు నందిపాటి రమేష్ టౌన్ కమిటీ సభ్యులు ఆలేటి శ్రీనివాస్ మంద నాగకృష్ణ నాయకులు లింగయ్య, వై.వెంకటేశ్వర్లు, రజిత, బాలకృష్ణ, రఘు, నసూర్, రుహీనా, సలీం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు




మహబూబాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి: అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని కోర్టు సెంటర్లో భారత రత్న బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ లు పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు.రోడ్డు భద్రతా నియమాలను పాటించడం, ఇతరులకు తెలియజేయడం, తోటి రోడ్డు వినియోగదారులను గౌరవించడం, ప్రమాదాలను నివారించడం వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి, రోడ్డు భద్రతకు సహకరించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని తెలియజేశారు. ఈ జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, మహబూబాబాద్ పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ గుగులోతు జ్యోతి, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, కౌన్సిలర్లు, కుల సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు మహిళా ఉద్యోగులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలు తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిది: మూడ్ గణేష్




ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: ఉద్యోగుల సమస్యలు తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ అన్నారు. పి ఆర్ టి యు టి జి ఆధ్వర్యంలో నిర్వహించిన రెండురోజుల దీక్ష శిబిరాన్ని సందర్శించిన ఆయన, రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి త్వరితగతిన పరిష్కరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల బాగోగులు, వారి సమస్యలు పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.. తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మాట్లాడుతూ ప్రజా సమస్యలైనా, ఉద్యోగ-ఉపాధ్యాయ సమస్యలైనా ఐక్య పోరాటాల ద్వారానే పరిష్కారం సాధ్యమని అన్నారు. దీక్ష శిబిరాన్ని సందర్శించిన ఆయన, గత రెండేళ్లుగా ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కాని పరిస్థితి దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. సీపీఐ పార్టీ ఎల్లప్పుడూ మీతో కలిసి పోరాటానికి సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు వెస్లీ, కోటేశ్వరరావు, రిటైర్డ్ పోలీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, విద్యానగర్ సర్పంచ్ శాంతి శ్రీ ప్రసాద్, ఉపసర్పంచ్ మురళి, ఏఐటీయూసీ సెక్రటరీ వెంకట్, కొత్తగూడెం సీపీఐ సెక్రటరీ జమలయ్య, ఇమంది ఉదయకుమార్, ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు లాల్ మొహమ్మద్ తదితరులు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**- డి నాగారంలో ఘనంగా డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు**
**- సర్పంచ్ సురుగు గౌరి శ్రీనివాస్ గౌడ్**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ సురుగు గౌరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సురుగు గౌరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడన్నారు. ఆయన చూపిన మార్గం సమానత్వం, విద్య, స్వాభిమానం అనే విలువలపై ఆధారపడి ఉందన్నారు. విద్య ద్వారా

# మరో రెండ్రోజుల్లో అమెరికా-ఇరాన్ రెండో విడత చర్చలు: ట్రంప్

- రెండ్రోజుల్లో ఇరాన్‌తో చర్చలు జరగొచ్చన్న ట్రంప్
- పాకిస్థాన్‌లోనే ఈ భేటీ జరగాలని కోరుకుంటున్నట్లు వెల్లడి
- పాక్ ఆర్మీ చీఫ్ పాత్రపై ట్రంప్ ప్రశంసలు
- చర్చలపై ఇరాన్ నుంచి స్పష్టత కరవు
- ఇటీవలి చర్చలు ఎలాంటి ఒప్పందం లేకుండానే ముగిసిన వైనం



వాషింగ్టన్/ఇస్లామాబాద్ : అమెరికా, ఇరాన్ మధ్య మరోసారి చర్చలు ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాబోయే రెండ్రోజుల్లోనే ఈ పరిణామం చోటుచేసుకోవచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ చర్చలు పాకిస్థాన్‌లో జరిగేందుకే తాము మొగ్గు చూపుతున్నట్లు ఆయన తెలిపారు. న్యూయార్క్ పోస్ట్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ విషయం వెల్లడించారు. "రాబోయే రెండ్రోజుల్లో ఏదైనా జరగవచ్చు. మేము అక్కడికి (పాకిస్థాన్‌కు) వెళ్లడానికే మొగ్గు చూపుతున్నాం" అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ చర్చల విషయంలో పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ అద్భుతంగా పనిచేస్తున్నారని, ఆయన అద్భుతమైన వ్యక్తి అని ప్రశంసించారు. అందుకే మళ్లీ అక్కడికే వెళ్లే అవకాశం ఉందని అన్నారు. ఇటీవల వారాంతంలో పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్ వేదికగా అమెరికాఇరాన్ దేశాల మధ్య చర్చలు జరిగాయి. ఈ సమావేశంలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బఘేర్ ఘలీబాఫ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. అయితే, ఆ చర్చల్లో ఎలాంటి ఒప్పందం కుదరలేదు. మరోవైపు, టెహ్రాన్, పాకిస్థాన్ మధ్య సందేశాలు మార్పిడి జరిగినట్లు ఇరాన్ ప్రభుత్వ మీడియా తెలిపింది. కానీ, అమెరికాతో మలివిడత చర్చలు జరపడంపై తమ వద్ద ఎలాంటి సమాచారం లేదని స్పష్టం చేసింది. దీంతో చర్చల పునరుద్ధరణపై ఉత్కంఠ కొనసాగుతోంది.



## ఓవర్ లోడ్ వాహనాలకు కొత్త రూల్స్... ఇక నుంచి అదిరిపోయే జరిమానా!

- జాతీయ రహదారులపై ఓవర్‌లోడ్ వాహనాలకు కొత్త రుసుము విధానం
- 10 శాతం వరకు ఓవర్‌లోడ్‌కు మినహాయింపు, ఆపై భారీగా జరిమానాలు
- ఓవర్‌లోడ్ ఫీజును ఫాస్టాగ్ ద్వారా మాత్రమే వసూలు చేయాలని నిర్ణయం
- నిబంధనల ఉల్లంఘన వివరాలు వాహన్ పోర్టల్‌లో నమోదు
- ఏప్రిల్ 15, 2026 నుంచి ఈ కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి

హైదరాబాద్, ఏప్రిల్ 14 : జాతీయ రహదారులపై పరిమితికి మించి బరువుతో (ఓవర్‌లోడ్) ప్రయాణించే వాహనాలపై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. రహదారుల భద్రతను పెంచడం, మౌలిక సదుపాయాలను కాపాడటమే లక్ష్యంగా కీలక సవరణలు చేసింది. ఈ మేరకు 'జాతీయ రహదారుల రుసుము (రేట్ల నిర్ధారణ, సేకరణ) నాలుగో సవరణ నిబంధనలు, 2026'ను కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ నోటిఫై చేసింది. ఈ కొత్త నిబంధనలు ఏప్రిల్ 15 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి రానున్నాయి. వాహనదారులు నిర్దేశిత బరువు పరిమితులను కచ్చితంగా పాటించేలా చూడటం, తద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించడం ఈ సవరణల ప్రధాన ఉద్దేశం.

**కొత్త ఫీజుల విధానం ఇదే**

సవరించిన నిబంధనల ప్రకారం, ఓవర్‌లోడ్ వాహనాలకు వాటి అదనపు బరువు శాతం ఆధారంగా రుసుము విధిస్తారు. వాహనం అనుమతించిన బరువు (గ్రాస్ వెహికల్ వెయిట్ GVW) కన్నా 10 శాతం వరకు అదనపు బరువు ఉంటే ఎలాంటి ఓవర్‌లోడ్ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. అయితే, 10 శాతం నుంచి 40 శాతం వరకు అదనపు బరువుతో పట్టుబడితే, టోల్ ప్లాజా వద్ద వసూలు చేసే బేస్ టోల్ రేటుకు రెట్టింపు రుసుమును ఓవర్‌లోడ్ ఫీజుగా చెల్లించాలి. ఒకవేళ అదనపు బరువు 40 శాతానికి మించి ఉంటే, ఆ వాహనానికి బేస్ రేటుకు ఏకంగా నాలుగు రెట్లు అధికంగా ఫీజు వసూలు చేస్తారు. ఈ భారీ రుసుములు వాహనదారులను నిబంధనలు పాటించేలా ప్రోత్సహిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది.

**టెక్నాలజీతో పారదర్శక అమలు**

ఈ ఓవర్‌లోడ్ రుసుముల వసూలు ప్రక్రియను పూర్తిగా సాంకేతికతతో అనుసంధానించారు. టోల్ ప్లాజాల వద్ద ఏర్పాటు చేసిన సర్టిఫైడ్ బరువు తూనిక యంత్రాల (WIM వేఇన్ మోషన్) ద్వారానే ఓవర్‌లోడ్‌ను నిర్ధారిస్తారు. ఒకవేళ ఏదైనా టోల్ ప్లాజా వద్ద ఈ తూనిక సౌకర్యం అందుబాటులో లేకపోతే, ఆ వాహనంపై ఎలాంటి ఓవర్‌లోడ్ ఫీజు విధించరు. ఓవర్‌లోడ్ రుసుమును కేవలం ఫాస్టాగ్ ద్వారా మాత్రమే వసూలు చేయాలని నిబంధనల్లో స్పష్టంగా పేర్కొన్నారు. నగదు చెల్లింపులకు ఆస్కారం లేదు. అంతేకాకుండా, నిబంధనలు ఉల్లంఘించిన వాహనాల వివరాలను జాతీయ వాహన రిజిస్టర్ (వాహన్) పోర్టల్‌లో నమోదు చేస్తారు. ఇది వాహనంపై శాశ్వత రికార్డుగా ఉంటుంది. ఈ నిబంధనలు ప్రారంభం కావడానికి ముందు అమలులో ఉన్న కొన్ని ప్రైవేట్ పెట్టుబడి ప్రాజెక్టులకు ఈ సవరణలు వర్తించవు. అయితే, ఆయా కన్సెషనర్లు అంగీకరిస్తే సవరించిన నిబంధనలను స్వీకరించవచ్చు. చెల్లుబాటు అయ్యే ఫాస్టాగ్ లేకుండా జాతీయ రహదారుల్లోకి ప్రవేశించే వాహనాలపై ఇప్పటికే ఉన్న నిబంధనల ప్రకారం చర్యలు వర్తిస్తాయి. ఈ కొత్త విధానం ద్వారా నిబంధనల అమలు మెరుగుపడటమే కాకుండా, ఓవర్‌లోడ్ వల్ల దెబ్బతింటున్న రహదారులను కాపాడవచ్చని, సరుకు రవాణాను మరింత సురక్షితంగా, సమర్థవంతంగా మార్చవచ్చని ప్రభుత్వం ఆశిస్తోంది.

## బీహార్ నూతన ముఖ్యమంత్రిగా సామ్రాట్ చౌదరి


- బీజేపీ శాసనసభా పక్ష నేతగా ఎన్నికైన సామ్రాట్ చౌదరి
- రేపు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం
- కుష్వాహా సామాజిక వర్గానికి చెందిన రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి



పాట్నా, ఏప్రిల్ 14 : బీహార్ తదుపరి ముఖ్యమంత్రిగా బీజేపీ నాయకుడు సామ్రాట్ చౌదరి రేపు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈరోజు నితీశ్ కుమార్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బీజేపీ శాసనసభా పక్షం సామ్రాట్ చౌదరిని తమ పార్టీ నేతగా ఎన్నుకుంది. దీనితో ఆయన రేపు ప్రమాణం చేయనున్నారు. మధ్యప్రదేశ్ మాజీ సీఎం, కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ ఎన్నిక కోసం పరిశీలకుడిగా వచ్చారు. 1990లో ఆర్జేడీలో సామ్రాట్ చౌదరి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 1999లో వ్యవసాయ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత ఆయన జేడీయూలో చేరారు. అనంతరం ఆయన బీజేపీలో చేరగా, కొన్నాళ్లకే 2018లో బీహార్ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 2023 మార్చిలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అయ్యారు. ఇప్పుడు బీహార్ ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన మొదటి బీజేపీ నేతగా ఆయన నిలవనున్నారు. ఆయన కుష్వాహా వర్గానికి చెందిన నాయకుడు. బీహార్‌లో యాదవుల తర్వాత కుష్వాహాల ప్రాబల్యం ఎక్కువగా ఉంటుంది. బీహార్‌లో ఇప్పటి వరకు ఈ వర్గానికి చెందిన నాయకుడికి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం రాలేదు. సామ్రాట్ చౌదరిని పెద్ద నాయకుడిగా చేస్తానని బీహార్ ఎన్నికల ప్రచారంలో కేంద్రమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ క్రమంలో తొలుత ఉపముఖ్యమంత్రిగా చేశారు. రేపు సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## అమెరికా బలగాలు మోహరించినప్పటికీ హర్మ్యూజ్‌ను దాటిన రెండు చిన్న దేశాల నౌకలు

- ఇరాన్ పోర్టులు, తీర ప్రాంతాల చుట్టూ 15 నౌకలను మోహరించిన అమెరికా
- ఇరాన్‌కు వచ్చే, ఆ దేశాన్ని వీడే నౌకలను అడ్డుకోవడానికి మోహరింపు
- అమెరికా దిగ్బంధనాన్ని తప్పించుకుని హర్మ్యూజ్‌ను దాటిన నౌకలు
- హర్మ్యూజ్‌ను దాటిన చైనాకు చెందిన ట్యాంకర్ 'రిచ్ స్టార్రీ'



దుబాయ్/వాషింగ్టన్: అమెరికా దిగ్బంధనాన్ని తప్పించుకుని చిన్న దేశాలకు చెందిన రెండు నౌకలు హర్మ్యూజ్ జలసంధిని దాటాయి. ఇరాన్‌కు వచ్చే, ఆ దేశాన్ని వీడే నౌకలను అడ్డుకోవడానికి ఆ దేశ పోర్టులు, తీరప్రాంతాల చుట్టూ 15కు పైగా యుద్ధ నౌకలను అమెరికా రంగంలోకి దింపింది. అమెరికా పెద్ద ఎత్తున మోహరించినప్పటికీ, లైబీరియా జెండా కలిగిన 'క్రిస్టియానా' అనే బల్క్ క్యారియర్ ఇరాన్ ఓడరేవులో ఆదివారం మొక్కజొన్న సరుకును దించినట్లు కెప్లర్ నౌక రవాణా ట్రాకింగ్ డేటా వెల్లడించింది. అమెరికా దిగ్బంధనం అమల్లోకి వచ్చిన రెండు గంటల తర్వాత ఈ నౌక హర్మ్యూజ్ గుండా ప్రయాణించి లారాక్ ద్వీపాన్ని దాటింది. కొమొరోస్ జెండా కలిగిన రెండో నౌక ఎల్పిస్ కూడా లారాక్ ద్వీపం నుంచి బయలుదేరి హర్మ్యూజ్‌ను దాటింది. ఈ రెండు మాత్రమే కాకుండా, చైనాకు చెందిన ట్యాంకర్ 'రిచ్ స్టార్రీ' కూడా హర్మ్యూజ్ జలసంధిని దాటింది. ట్రంప్ హెచ్చరికలను చైనా పట్టించుకోలేదు. పలు నౌకలు హర్మ్యూజ్ జలసంధిని దాటడంపై ఇరాన్ స్పందించింది. ట్రంప్‌నకు భయపడే దేశాలకు మాత్రమే ఈ దిగ్బంధనం వర్తిస్తుందని తెలిపింది. అమెరికా నౌకాదళం తన పెద్ద అందమైన నౌకలతో హర్మ్యూజ్ వద్ద మోహరించాలని చూసినప్పటికీ, బీజింగ్ మాత్రం వాటిని దాటుకుని వెళ్లిందని ఎద్దేవా చేసింది.

## డీలిమిటేషన్‌పై కేంద్రానికి స్టాలిన్ 'ఫైనల్ వార్నింగ్' : వీధుల్లోకి వచ్చి పోరాడతామని హెచ్చరిక

- డీలిమిటేషన్‌పై ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటే ఊరుకోబోమన్న స్టాలిన్
- పునర్విభజన ప్రక్రియ అశాస్త్రీయంగా ఉందని విమర్శ
- దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాల కోసం రాజీలేని పోరాటం చేస్తామని వ్యాఖ్య




చెన్నై : తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై కేంద్ర ప్రభుత్వానికి కఠిన హెచ్చరికలు జారీ చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ఒక వీడియోను విడుదల చేస్తూ, దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాల కోసం రాజీలేని పోరాటం చేస్తామని ప్రకటించారు. డీలిమిటేషన్‌పై ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటే తమిళనాడు చూస్తూ ఊరుకోదని, ఇది బెదిరింపు కాదని, కేంద్రానికి తన 'ఫైనల్ వార్నింగ్' అని స్టాలిన్ హెచ్చరించారు. అవసరమైతే రాష్ట్రంలోని ప్రతి కుటుంబం వీధుల్లోకి వచ్చి పోరాడుతుందని, ఈ పోరాటంలో ప్రజలే గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రం చేపట్టబోయే నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ అశాస్త్రీయంగా ఉందని, దీనిని తాము మొదటి నుంచి వ్యతిరేకిస్తున్నామని స్టాలిన్ స్పష్టం చేశారు. ఈ అంశంపై ఇప్పటికే చెన్నైలో ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, రాజకీయ పార్టీలతో సంయుక్త కార్యాచరణ కమిటీ సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగదని ప్రధాని మోదీ పార్లమెంటులో హామీ ఇవ్వాలని తాము డిమాండ్ చేసినా, ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని మండిపడ్డారు. ఈ విషయంపై చర్చించేందుకు అపాయింట్‌మెంట్ కోరినా కేంద్రం పట్టించుకోలేదని ఆరోపించారు.

## మహారాష్ట్రలో ఆటో, ట్యాక్సీడ్రైవర్లకు మరాఠీ రావాల్సిందే.. లేకపోతే లైసెన్స్ కట్!

- మహారాష్ట్రలో ఆటో, ట్యాక్సీ డ్రైవర్లకు మరాఠీ భాష తప్పనిసరి
- మే 1 నుంచి ఈ నిబంధన అమల్లోకి రానున్నట్టు ప్రభుత్వం ప్రకటన
- మరాఠీ చదవడం, రాయడం రాని వారి లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరిక
- ప్రయాణికుల నుంచి వస్తున్న ఫిర్యాదుల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడి
- నిబంధనలు ఉల్లంఘించే అధికారులపైనా కఠిన చర్యలు తప్పవన్న మంత్రి



ముంబై : మహారాష్ట్రలో లైసెన్స్ కలిగిన ఆటో, ట్యాక్సీ డ్రైవర్లకు ఇకపై మరాఠీ భాష తప్పనిసరిగా తెలిసి ఉండాలి. ఈ నిబంధన మే 1 (మహారాష్ట్ర దినోత్సవం) నుంచి అమల్లోకి రానుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ప్రతాప్ సర్నాయక్ మంగళవారం ప్రకటించారు. మరాఠీ చదవడం, రాయడం రాని డ్రైవర్ల లైసెన్సులను రద్దు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ నిబంధన అమలు కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 59 ప్రాంతీయ, ఉపప్రాంతీయ రవాణా కార్యాలయాల ద్వారా ప్రత్యేక తనిఖీలు చేపట్టనున్నారు. ఈ తనిఖీల సమయంలో డ్రైవర్లకు మరాఠీ చదవడం, రాయడం వచ్చో లేదో పరిశీలిస్తారు. నిబంధనలు పాటించని వారి లైసెన్సులు తక్షణమే రద్దు చేస్తారు. ముంబై మెట్రోపాలిటన్ రీజియన్, ఛత్రపతి శంభాజీ నగర్, నాగ్‌పూర్ వంటి నగరాల్లో చాలా మంది డ్రైవర్లు ప్రయాణికులతో మరాఠీలో మాట్లాడటం లేదని, కొందరు మాట్లాడటానికి ఇష్టపడటం లేదని పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయని మంత్రి సర్నాయక్ తెలిపారు. వ్యాపారం కోసం ఒక రాష్ట్రంలో నివసించేటప్పుడు అక్కడి భాషను గౌరవించడం, నేర్చుకోవడం అందరి బాధ్యత అని ఆయన అన్నారు. నియమాలను ఉల్లంఘించి తప్పుడు పద్ధతిలో లైసెన్సులు జారీ చేసే రవాణా శాఖ అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. గతంలో 2016లో కూడా ప్రభుత్వం ఇలాంటి ఆదేశాలు జారీ చేసినప్పటికీ, అది వలసదారులపై వివక్ష చూపుతోందనే వాదనలతో న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కొంది. అయితే, మహారాష్ట్ర మోటారు వాహన నిబంధనల ప్రకారం, ప్రజా సేవ అవసరాల దృష్ట్యా పర్మిట్ల మంజూరుకు షరతులు విధించే అధికారం రాష్ట్రానికి ఉందని అధికారులు స్పష్టం చేస్తున్నారు.



## బిహార్ సీఎం నీతీశ్ కుమార్ రాజీనామా


పాట్నా, ఏప్రిల్ 14 (బిహార్) : బిహార్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ తన పదవికి రాజీనామా చేశారు. పత్రాన్ని గవర్నర్‌కు అందజేశారు. అంతకుముందు క్యాబినెట్ చివరి సమావేశాన్ని ఏర్పాటు చేసి.. మంత్రివర్గ రద్దు విషయాన్ని సహచరులకు తెలియజేశారు. బిహార్ ముఖ్యమంత్రిగా దాదాపు రెండు దశాబ్దాలు కొనసాగిన నీతీశ్ కుమార్ ఇటీవల రాజ్యసభ ఎంపీగా ప్రమాణస్వీకారం చేసిన మరికాసేపట్లో కొత్త ముఖ్యమంత్రిని ఎంపిక చేయనుంది. బుధవారం కొత్త ప్రభుత్వం ఏర్పాటు కానుంది. ఇప్పటివరకు ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సమ్రాట్ చౌధరీ కొత్త సీఎం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సమాచారం. కేంద్ర సహాయమంత్రి నిత్యానంద రాయ్ పేరు కూడా

# ఆల్కహాల్‌పై కంట్రోల్ తప్పుతున్నారా?.!



మద్యం విపరీతంగా తాగడం వల్ల చాలా అనారోగ్య సమస్యలు వస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. అది మెదడును తీవ్రంగా ప్రభావితం చేస్తుందంటున్నారు. ఆల్కహాల్ వల్ల మెదడులోని ఐదు ముఖ్యమైన ప్రాంతాలు ప్రభావితమవుతున్నాయి. అవేంటో తెలుసుకుందాం.





## న్యూరో ట్రాన్స్ మీటర్ యాక్టివిటీ

న్యూరోట్రాన్స్‌మీటర్లు మెదడులోని నరాల సందేశాల మార్పిడిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఆల్కహాల్ ఈ న్యూరోట్రాన్స్‌మీటర్ల పనితీరును మారుస్తుంది. ఇది ఆలోచనా శక్తిని తగ్గిస్తుంది.

## మెదడు నిర్మాణం

అతిగా మద్యం తాగడం వల్ల మెదడు నిర్మాణంలో మార్పులు వస్తాయి. ఇది మెదడు కణజాల పరిమాణాన్ని తగ్గిస్తుంది. ద్రవంతో నిండిన మెదడు జఠరికల పరిమాణాన్ని పెంచుతుంది. ఫలితంగా వ్యక్తి ఆలోచనా సామర్థ్యం బలహీనపడుతుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, నిర్ణయం తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది.

## న్యూరోకెమికల్ అసమతుల్యత

ఆల్కహాల్ ఎక్కువ తీసుకోవడం వల్ల న్యూరోట్రాన్స్‌మీటర్ల సున్నితమైన సమతుల్యత దెబ్బతింటుంది. ఈ అసమతుల్యత డిప్రెషన్, ఆందోళన వంటి మానసిక వ్యాధులకు దారితీస్తుంది. అలాగే ఇది స్వీయ నియంత్రణను తగ్గిస్తుంది.



## మెసోలింబిక్ మార్గం

ఆల్కహాల్ డోపమైన్ స్థాయిలను పెంచడం ద్వారా మెదడు మెసోలింబిక్ వ్యవస్థను సక్రియం చేస్తుంది. ఇది ఆనందం ఉద్దీపన అనుభూతిని కలిగిస్తుంది. కాలక్రమేణా ఈ రివార్డ్ మార్గాలు పదేపదే మద్యం తాగడంతో సున్నితంగా మారతాయి.

## మెదడు పనితీరు


ఆల్కహాల్ సమస్య పరిష్కారానికి తీసుకునే చర్యలను ప్రభావితం చేస్తుంది. ఇది సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. రిస్క్ తీసుకునే ప్రవర్తనను పెంచుతుంది.

# పిల్లలు హైట్ పెరగాలంటే..

ప్రస్తత జనరేషన్‌లో తల్లిదండ్రులు తమ పిల్లల గురించి చాలా శ్రద్ధ తీసుకోవాలి. వారు పుట్టినప్పటి నుంచి పెరిగేదాకా జాగ్రత్తగా గమనిస్తూ ఉండాలి. కొంతమంది పిల్లలు వయసుకు తగ్గట్లుగా హైట్ పెరగరు. దీనికి అనేక కారణాలు ఉంటాయి. ముందుగా పిల్లలకి సరైన పోషకాహారం లభిస్తుందో లేదో గమనించాలి. పోషక విలువలు అందించకపోతే బిడ్డ ఎదుగుదల ఆగిపోతుంది. ఈ రోజుల్లో పిల్లలు ఫాస్ట్, జంక్ ఫుడ్స్ తినడానికి ఇష్టపడుతున్నారు. కానీ ఇవి ఆరోగ్యానికి మంచిది కాదు. పిల్లలు హైట్ పెరగడానికి కొన్ని ఆహారాలు అందించాలి.








## పాలు

పాలలో అన్ని రకాల పోషకాలు ఉంటాయి. పాలు సంపూర్ణ ఆహారం అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇందులో ఉండే క్యాల్షియం, ప్రొటీన్ పిల్లల ఎముకలు, కండరాల అభివృద్ధికి తోడ్పడతాయి. పిల్లలకు ఉదయం సాయంత్రం పాలు తాగేలా చూసుకోవాలి.

## గ్రీన్ లీఫీ వెజిటబుల్స్

కొంతమంది పిల్లలు ఆకు కూరలు తినడానికి ఇష్టపడరు. బదులుగా ఆయిల్, జంక్ ఫుడ్‌ను ఇష్టపడతారు. తల్లిదండ్రులు పిల్లలకు ఆకుపచ్చ కూరగాయలను తినిపించడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఇందులో ఐరన్, మెగ్నీషియం, ఫైబర్, ఫోలేట్, పొటాషియం, కాల్షియం, విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ కె ఉంటాయి. ఇవి పిల్లల ఎత్తును పెంచడంలో సాయపడుతాయి.

## పండ్లు


అన్ని వయసుల వారు పండ్లు తినమని సలహా ఇస్తారు. ఎందుకంటే ఇవి ఆరోగ్యానికి చాలా మంచివి. వీటిలో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఈ రోజు నుంచే పిల్లలకు పండ్లు తినిపించడం అలవాటు చేయండి.

## గుడ్డు

గుడ్లలో ప్రోటీన్ అధికంగా ఉంటుంది. పిల్లలకు అల్పాహారంలో ఉడికించిన గుడ్లను తప్పక తినిపించాలి. ఇందులో ప్రొటీన్‌తోపాటు, పిండి పదార్థాలు, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరం పెరుగుదలపై పాజిటివ్ ప్రభావాన్ని చూపుతుంది.

# లివర్ డ్యామేజ్ లక్షణాలు ఇవే..

లివర్ శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవం. బాడీలో జరిగే అన్ని పనుల్లో దీని సహకారం ఉంటుంది. ఇది శరీరంలోని మలినాలను బయటికి పంపిస్తుంది. అయితే కొన్ని కారణాల వల్ల లివర్ డ్యామేజ్ అవుతుంది. కానీ డ్యామేజ్ లక్షణాలు తొందరగా బయటపడవు. ఆలస్యంగా తెలియడం వల్ల అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. ఆల్కహాల్ తాగేవారిలో లివర్ వ్యాధులు ఎక్కువగా వస్తాయనడంలో సందేహం లేదు. కానీ వైరల్ ఇన్ఫెక్షన్, ఊబకాయం, జన్యు కారణాల వల్ల కూడా లివర్ సమస్యలు ఏర్పడుతాయి. ఇలాంటి సందర్భంలో వాటిని ముందుగా గుర్తించడం అవసరం. అలాంటి వాటి గురించి ఈ రోజు తెలుసుకుందాం.




## మలం రంగులో మార్పు


మలం మట్టి రంగులో మారితే లివర్ పనిచేయడం లేదని అర్థం. సిర్రోసిస్ వంటి వ్యాధులలో లివర్ వాపునకు గురవుతుంది. ఇది పొట్ట విస్తరణగా కారణమవుతుంది. పాదాలు, చీలమండల వాపు కూడా సంభవిస్తుంది. లివర్ వ్యాధి ఉన్న రోగులకు చర్మం కింద పిత్త లవణాలు పేరుకుపోవడం వల్ల నిరంతర దురద ఉంటుంది. ఈ దురద ఎక్కడైనా రావచ్చు కానీ అరచేతులు, అరికాళ్లలో ఎక్కువగా వస్తుంది. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ని సంప్రదించి లివర్ టెస్ట్ చేయించుకోవాలి.

## అలసట, బలహీనత

నిరంతర అలసట, బలహీనత కాలేయ వ్యాధికి ప్రారంభ సంకేతాలు. ఇలాంటి సందర్భంలో వెంటనే డాక్టర్‌ని సంప్రదించాలి. పొట్ట పైభాగంలో నొప్పి లివర్ వాపునకు సంకేతం. ఈ నొప్పి తేలికపాటి నుంచి తీవ్రంగా మారుతుంది. కొవ్వు పదార్థాలు తిన్న తర్వాత మరింత పెరుగుతుంది. లివర్ సమస్యల వల్ల మూత్రం రంగు మారుతుంది. ఈ స్థితిలో మూత్రం రంగు టీ రంగు లేదా గోధుమ రంగులోకి మారుతుంది.







# డ్రాగన్ మూవీలో ఆలియా భట్..?

జూనియర్ ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. ప్రస్తుతానికి 'డ్రాగన్' అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ ఒక కీలక పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. గతంలో రాజమౌళి తెరకెక్కించిన 'ఆర్ఆర్ఆర్ చిత్రంలో తారక్, ఆలియా కలిసి నటించి మెప్పించగా, మరోసారి ఈ జంట వెండితెరపై కనిపించబోతుండటం అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది.

ఈ సినిమాలో ఆలియా భట్ కేవలం గ్లామర్ పాత్రకే పరిమితం కాకుండా, కథను మలుపు తిప్పే ప్రాధాన్యత ఉన్న పాత్రలో కనిపిస్తారని సమాచారం. ఇప్పటికే కన్నడ నటి రుక్మిణి వసంత్ ఈ చిత్రంలో కథానాయికగా ఎంపికైనట్లు ప్రచారం జరుగుతుండగా, ఆలియా కూడా చేరితే సినిమాలో ఇద్దరు హీరోయిన్లు ఉండే అవకాశం ఉంది. దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇప్పటికే ఆలియాను సంప్రదించారని, దానికి ఆమె సానుకూలంగా స్పందించారని టాక్ నడుస్తోంది, అయితే దీనిపై చిత్ర యూనిట్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా కోసం ఎన్టీఆర్ ప్రత్యేకంగా 'కలరిపయట్టు' వంటి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందుతున్నారు. ప్రశాంత్ నీల్ మార్క్ హై-వోల్టేజ్ యాక్షన్‌కు ఆలియా వంటి టాలెంటెడ్ నటి తోడైతే, ఈ పాన్-ఇండియా చిత్రం బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు.

# తొలిసారి అలాంటి పాత్ర చేస్తున్నా

**'లీసా'పై అనన్య ఆసక్తికర వ్యాఖ్యలు**

**- 'లీసా'లో తన పాత్ర చాలా వైవిధ్యంగా అనిపించిందన్న అనన్య**

టాకీస్: టాలీవుడ్ యువ నటి అనన్య నాగళ్ల ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'లీసా'. జవహర్ లాల్ రాజు దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను, టైటిల్‌ను నిన్న హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో చిత్ర బృందం విడుదల చేసింది. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం చివరి దశలో ఉంది.

ఈ సందర్భంగా అనన్య నాగళ్ల మాట్లాడుతూ, కథ విన్న వెంటనే ఈ సినిమా చేయడానికి అంగీకరించానని తెలిపారు. "ఒక నటిగా నా పాత్రకు ప్రాధాన్యత ఉందా, కొత్తగా ఏం చేయగలను అని ఆలోచిస్తాను. 'లీసా'లో నా పాత్ర చాలా వైవిధ్యంగా అనిపించింది. హీరోయిన్లకు ఇలాంటి పవర్‌ఫుల్ పాత్రలు దొరకడం చాలా అరుదు. అందుకే వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చాను" అని ఆమె వివరించారు. ఈ సినిమా తన కెరీర్‌లో కచ్చితంగా గుర్తుండిపోయే చిత్రంగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

సినిమాటోగ్రాఫర్ సతీష్ రెడ్డి అందించిన విజువల్స్ గురించి ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు. "గతంలో నేను నటించిన ఏ సినిమా విజువల్స్ చూసి కూడా ఇంతలా ఎగ్జైట్ కాలేదు. ఆయన పనితనం చూశాక నటిగా ఇంకా బాగా చేయాలనే స్ఫూర్తి కలిగింది," అని అనన్య కొనియాడారు. తెల్లవారుజాము వరకు షూటింగ్ చేస్తూ చిత్ర బృందం ఎంతో కష్టపడిందని ఆమె గుర్తుచేసుకున్నారు.





# టాక్సిస్ వాయిదా రూమర్స్‌కు చెక్

'టాక్సిక్' కొన్ని రోజులుగా వార్తల్లో నిలుస్తున్న విషయం తెలిసిందే. యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో రానున్న ఈ సినిమా మరోసారి వాయిదా పడనుందని జోరుగా ప్రచారం జరుగుతోంది. తాజాగా ఈ వార్తలను టీమ్ ఖండించింది. అనుకున్న షెడ్యూల్ ప్రకారం జూన్ 4నే సినిమా విడుదల అవుతుందని స్పష్టంచేసింది. ఈ సినిమాను అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం చేయడానికి కూడా సిద్ధమైనట్లు తెలిపింది. నిర్మాత నమిత్ మల్హోత్రాతో కలిసి యశ్ ప్రచారం మొదలుపెట్టారు. అమెరికాలో జరుగుతోన్న సినిమాకాన్ కార్యక్రమానికి హాజరుకానున్నారు. 'టాక్సిక్'తో పాటు ఆయన మరో చిత్రం 'రామాయణ' గురించి కూడా ఈ కార్యక్రమంలో మాట్లాడనున్నారు. దీంతో యశ్ టాక్సిక్ వాయిదా వార్తలకు చెక్ పడింది. ఇందులో అయిదుగురు హీరోయిన్లు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నదియా పాత్రలో కియారా కనిపించనుండగా హ్యూమా ఖురేషీ ఎలిజిబెత్‌గా, నయనతార గంగ పాత్రలో, రెబెకాగా తారా సుతారియా అలరించనున్నారు. మెలిసా అనే పాత్రలో రుక్మిణి వసంత్ ఆకట్టుకోనున్నారు.

# సంక్రాంతికి అనిల్ రావిపూడి సినిమా

## ముందే డిజిటల్ హక్కులు దక్కించుకున్న జీ5

టాలీవుడ్‌లో వరుస విజయాలతో 'హిట్ మిషన్'గా పేరు తెచ్చుకున్న అనిల్ రావిపూడి మరో క్రేజీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. 2027 సంక్రాంతి బరిలోకి ఈసారి మల్టీస్టారర్ చిత్రంతో దిగేందుకు సిద్ధమవుతున్నారు. ఈ సినిమాలో వెంకటేష్, కల్యాణ్ రామ్ కలిసి నటించనుండటం విశేషం. ఈ కాంబినేషన్ పై ఇప్పటికే ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. హీరోయిన్ల విషయానికి వస్తే, కృతిశెట్టి ఒక కథానాయికగా ఫిక్స్ కాగా, మరో కీలక పాత్ర కోసం కీర్తి సురేష్ పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. దీంతో ఈ సినిమా కాస్టింగ్ మరింత బలంగా మారుతోంది. ఇంకా షూటింగ్ ప్రారంభం కాకముందే ఈ చిత్రం ఓటీటీ మార్కెట్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జీ5 ఈ సినిమా డిజిటల్ హక్కులను భారీ ధరకు దక్కించుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. అనిల్ రావిపూడి గత చిత్రాలకు ఓటీటీలో వచ్చిన ఆదరణ దృష్ట్యా ఈ డీల్ రికార్డు స్థాయిలో జరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ పనులు విశాఖపట్నంలో శరవేగంగా కొనసాగుతున్నాయి. ప్రతి సినిమా స్క్రిప్ట్‌ను వైజాగ్‌లోనే పూర్తి చేసే సెంటిమెంట్ ఉన్న అనిల్ రావిపూడి, ఇప్పటికే ఈ సినిమా ఫస్ట్ హాఫ్‌ను లాక్ చేసినట్లు సమాచారం. త్వరలోనే షూటింగ్ ప్రారంభించి, సంక్రాంతి సీజన్‌లో మరోసారి బాక్సాఫీస్ వద్ద సత్తా చాటాలని దర్శకుడు ఎలాన్ చేస్తున్నాడు.



ఫ్యామిలీ ఎంట్టంలనర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రం, అనిల్ రావిపూడి స్టైల్ కామెడీ, ఎమోషన్‌తో ప్రేక్షకులను ఆకట్టుకోనుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. స్టార్ హీరోల కలయిక, హిట్ డైరెక్టర్ కాంబో, భారీ ఓటీటీ డీల్ అన్నీ కలిసి ఈ సినిమాను ఇప్పటినుంచే మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్‌గా నిలబెడుతున్నాయి. కాగా, అనీల్ రావిపూడి ఇప్పటి వరకు తెరకెక్కించిన అన్ని చిత్రాలు బాక్సాఫీస్ దగ్గర భారీ విజయం సాధించిన విషయం తెలిసందే.

# 20 ఏళ్ల రికార్డు మిస్!

వైభవ్ సూర్యవంశీ.. క్రికెట్‌లో ప్రస్తుతం ఇతడో సంచలనం. 15 ఏళ్ల వయసులోనే మేటీ బౌలర్లను ఎదుర్కొంటూ పరుగులు సాధిస్తున్నాడు. తన వయసు పిల్లలు స్కూల్స్‌కు వెళ్తూ.. అండర్ 15, 16 టోర్నీలు ఆడుతుంటే మనోడు మాత్రం సీనియర్ ప్లేయర్లతో ఢీ అంటే ఢీ అంటున్నాడు. బుమ్రా, బౌల్ట్, భువనేశ్వర్ కుమార్, హేజల్ వుడ్ లాంటి బౌలర్లను ఎదుర్కొంటున్నాడు. బుమ్రా వేసిన తొలి బంతినే సిక్సర్ బాది అందరినీ ఆశ్చర్యపరిచాడు. సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్ ముందు వరకు కూడా 4 మ్యాచ్‌లలో వరుసగా 52, 31, 39, 78 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో ఆరెంజ్ క్యాప్ కోసం పోటీ పడుతున్నాడు. అద్భుతమైన ఫామ్‌లో ఉన్న అతనిపైనే అందరి దృష్టి ఉంది. కానీ, సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన పోరులో వైభవ్ సూర్యవంశీ ఒక చెత్త రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన పోరులో వైభవ్ సూర్యవంశీ ఎదుర్కొన్న తొలి బంతికే అవుటయ్యాడు. గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ కెరీర్‌లో గోల్డెన్ డక్‌గా వెనుదిరగడం ఇదేతొలిసారి. 2025 సీజన్‌లో ఒక మ్యాచ్‌లో రెండు బంతులకు డకౌట్ అయ్యాడు. కానీ, గోల్డెన్ డక్ అవ్వడం ఇదే తొలిసారి. ఇక అదే సమయంలో 20 ఏళ్ల క్రితం నెలకొల్పిన రికార్డును సమం చేయడంలో విఫలం అయ్యాడు. క్రికెట్ చరిత్రలో అత్యంత వేగంగా 1000 పరుగులు చేసిన రికార్డును సమం చేసే అవకాశం సూర్యవంశీకి లభించింది. ఈ రికార్డును బ్రాడ్ హాడ్జ్, షాన్ మార్ష్ సంయుక్తంగా కలిగి ఉన్నారు. వారిద్దరూ టీ20 క్రికెట్‌లో 23 ఇన్నింగ్స్‌లలో 1000 పరుగులు సాధించారు. 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ఇప్పటివరకు 22 ఇన్నింగ్స్‌లలో 901 పరుగులు చేశాడు. సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్ అతనికి 23వ మ్యాచ్. ఇందులో అతను మరో 99 పరుగులు చేస్తే, 20 ఏళ్ల నాటి రికార్డును సమం చేస్తాడు. అయితే ఎదుర్కొన్న తొలి బంతికే అవుటవ్వడంతో అరుదైన అవకాశాన్ని మిస్ చేసుకున్నాడు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 216 పరుగుల భారీ స్కోరు సాధించిన సన్‌రైజర్స్, ప్రత్యర్థికి 217 పరుగుల క్లిష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించింది. ఇషాన్ కిషన్ (44 బంతుల్లో 91; 8 ఫోర్లు, 6 సిక్సర్లు) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. హెన్రిచ్ క్లాసెన్ (26 బంతుల్లో 40; 1 ఫోర్, 3 సిక్సర్లు) మరోసారి నిలకడ ప్రదర్శించాడు. అనంతరం రాజస్తాన్ రాయల్స్ 19 ఓవర్లలో 159 పరుగులకు ఆలౌటైంది. ప్రఫుల్ హింగే, సకీబ్ హుస్సేన్‌లు చెరో 4 వికెట్లతో రాజస్తాన్ రాయల్స్ నడ్డి విరిచారు. ఈషాన్ మలింగకు 2 వికెట్లు దక్కాయి. డెనొవాన్ ఫెరీరా (69) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. రవీంద్ర జడేజా (45) రాణించాడు. వీరిద్దరు మినహా రాజస్థాన్ బ్యాటింగ్ పేకమేడలా కుప్పకూలింది.



# రాజస్థాన్‌పై వ్యూహం బాగా పనిచేసింది

**సన్‌రైజర్స్ హైదరాబాద్ సారథి ఇషాన్ కిషన్**

సన్‌రైజర్స్ హైదరాబాద్ తాత్కాలిక సారథి ఇషాన్ కిషన్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. జట్టు ప్రయోజనాల దృష్ట్యా వికెట్ కీపింగ్ బాధ్యతల నుంచి తప్పుకుని, కేవలం ఫీల్డర్‌గా మైదానంలో ఉండాలని నిశ్చయించుకున్నాడు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ మార్పు స్పష్టమైన ఫలితాలను ఇవ్వడమే కాకుండా, బౌలర్లతో కమ్యూనికేషన్ సమస్యను కూడా తీర్చిందని ఆయన వెల్లడించాడు. సాధారణంగా ఎంఎస్ ధోనీ వంటి దిగ్గజాలు వికెట్ల వెనుక ఉండి జట్టును అద్భుతంగా నడిపించేవాడు. అయితే తాను ధోనీని కాదని, వికెట్ కీపింగ్ చేస్తూ బౌలర్లను నియంత్రించడం తనకు సవాలుగా మారుతోందని ఇషాన్ కిషన్ నిజాయితీగా ఒప్పుకున్నాడు. కీపింగ్ గ్లౌజులు ధరించినప్పుడు బౌలర్ల వద్దకు వెళ్లి ప్రణాళికలు చర్చించడానికి సమయం సరిపోవడం లేదని, దీనివల్ల క్షేత్రస్థాయిలో కొంత గందరగోళం నెలకొంటుందని ఆయన అభిప్రాయపడ్డాడు. అందుకే సలీల్ అరోరాకు కీపింగ్ బాధ్యతలు అప్పగించి, తాను ఫీల్డింగ్‌లో ఉంటూ బౌలర్లతో నిరంతరం సంప్రదింపులు జరిపినట్లు తెలిపాడు. పాట్ కమిన్స్ గైర్హాజరీలో జట్టును నడిపిస్తున్న ఇషాన్, ఫీల్డర్‌గా ఉండటం వల్ల బౌలర్లకు ఎప్పటికప్పుడు సూచనలు ఇవ్వడం సులభమైందని తెలిపాడు. "కెప్టెన్‌గా బౌలర్లతో మాట్లాడటం చాలా ముఖ్యం. ఫీల్డింగ్‌లో ఉంటే వారు ఏ బంతి వేయాలనుకుంటున్నారో చర్చించి, దానికి అనుగుణంగా ఫీల్డింగ్ సెట్ చేయవచ్చు. రాజస్థాన్‌పై ఈ వ్యూహం బాగా పనిచేసింది" అని మ్యాచ్ అనంతరం ఇషాన్ పేర్కొన్నాడు. రాబోయే మ్యాచ్‌ల్లో కూడా ఇదే పద్ధతిని కొనసాగించే అవకాశం ఉందని



ఆయన స్పష్టం చేశాడు. రాజస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓపెనర్లు అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్ త్వరగా అవుట్ అయినప్పటికీ, ఇషాన్ కిషన్ 91 పరుగులతో బాధ్యతాయుత ఇన్నింగ్స్ ఆడాడు. జట్టు బ్యాటింగ్ సామర్థ్యంపై ఆయన ధీమా వ్యక్తం చేశాడు. "మా జట్టులో ప్రతి మ్యాచ్‌లోనూ 200 పైగా పరుగులు చేసే సత్తా ఉంది. ముఖ్యంగా అభిషేక్ శర్మ ఒకసారి కుదురుకుంటే జట్టు స్కోరును 260 నుంచి 270 వరకు తీసుకెళ్లగలడు. అందుకే అతడిని తన సహజ సిద్ధమైన ఆటను ఆడనిస్తున్నాం.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.